విలేఖరులు కావలెను
రాష్ట్ర వ్యాప్తముగా అన్ని జిల్లా లకు బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్ లు, నియోజకవర్గ స్థాయి ఇంచార్జ్ లు, మండలముల వారిగా రిపోర్టర్ లు కావలెను.
(అనుభవము కలవారికి ప్రాదాన్యత కలదు)
పూర్తి వివరములకు : 6281086394 సంప్రదించగలరు
ఎడిటర్ చల్లా శ్రీకాంత్

RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM

గుంటూరు, సంపుటి : 02 సంచిక : 5 | బుధవారం 22 - 1 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 వెల : రూ.2-00

GUNTUR VOL-02 ISSUE - 5 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 22 WEDNESNDAY JANUARY 2025 PAGES : 8 Rs :2-00

# వాతావరణ ఉష్ణోగ్రతల అదుపుకు క్లీన్ ఎనర్జీ ఒక్కటే పరిష్కారం..!



**దావోస్,** ప్రపంచవ్యాప్తంగా పెరిగిపోతున్న కర్బన ఉద్గారాలను తగ్గించి, వాతావరణంలో ఉష్ణోగ్రతలను అదుపు చేయడానికి క్లీన్ ఎనర్జీ ఒక్కటే ఏకైక పరిష్కార మార్గమని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. దావోస్ బెల్వెడేర్ లో వరల్డ్ ఎకనమిక్ ఫోరం వేదికగా "పర్యావరణ పరిరక్షణ %-% వాతావరణ ఉద్యమ భవిష్యత్" అనే అంశంపై స్వనీతి ఆధ్వర్యాన నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి స్వనీతి ఇనిషియేటివ్ సిఇఓ రిత్వికా భట్టాచార్య వ్యాఖ్యాతగా వ్యవహరించగా, జోర్డాన్ క్వీన్ డాక్టర్ రానియా అల్ అబ్దుల్లా, పోర్చుగల్ మాజీ ప్రధాని జోస్ మాన్యుల్ బరాసో, యునెస్కాప్ చీఫ్ సైంటిస్ట్ డాక్టర్ మార్గా గ్యుయల్ సోలెర్, సెడ్ ఫండ్ ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ వికాస్ మెహతా, ఇండోనేషియా జాతీయాభివృద్ధి మంత్రి రచ్మట్ పంబుడి, ఇండికా ఎనర్జీ ప్రెసిడెంట్ డైరక్టర్ అర్షాద్ రజీద్, రెన్యు పవర్ జింక్ సిఇఓ వైశాలి నిగమ్ సిన్హా పాల్గొన్నారు. సమావేశంలో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... 2023 ఇప్పటివరకు అత్యంత వేడి సంవత్సరంగా నమోదైంది. అ ఏడాది పూర్వ పారిశ్రామిక సగటు కంటే 1.45ీ%జ% అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. గ్రీన్ హౌస్ వాయు సాంద్రతలు 2022లో గరిష్టస్థాయికి చేరాయి, ఆ తర్వాత కూడా అది కొనసాగుతూనే ఉంది. గత 65సంవత్సరాల్లో ఎన్నడూ లేనివిధంగా సముద్రపు వేడి గరిష్టస్థాయికి చేరింది. 2022-23లో గ్లేసియర్ నష్టం రికార్డుస్థాయికి చేరింది. కేవలం స్విట్జర్లాండ్ లోనే రెండేళ్లలో హిమానీనద పరిమాణం 10% కోల్పోయింది. ఈ పరిస్థితుల్లో ప్రపంచవ్యాప్తంగా పరివర్తన కోసం 2030నాటికి పునరుత్పాదక శక్తి, వాతావరణ లక్ష్యాలను చేరుకోవడానికి 4ట్రిలియన్ డాలర్ల పెట్టుబడులు అవసరమవుతాయి. 2050నాటికి క్లీన్ హైడ్రోజన్ డిమాండ్ 125 - 585 ఎంటిపిఎ నడుమ ఉంటుంది. అప్పటికి పవర్ మార్కెట్ లో 50 నుంచి 65శాతంతో గ్రీన్ హైడ్రోజన్ పై చేయి సాధిస్తుంది. 2024లో గ్లోబల్ గ్రీన్ హైడ్రోజన్ పరిమాణం %వి%6.49 బిలియన్లను అధిగమించింది. 2032నాటికి ఇది సగటున 31శాతం పెరిగే అవకాశం ఉంది.

**కార్బన్ తీవ్రతను 45శాతం తగ్గించేలా భారత్ చర్యలు:** పారిస్



ఒప్పందంపై సంతకం చేసిన భారత్ కర్బన ఉద్గారాలను తగ్గించేందుకు చిత్తశుద్ధితో కృషిచేస్తోంది. 2030 నాటికి కార్బన్ తీవ్రతను 45% తగ్గించేందుకు ప్రణాళికా బద్ధంగా చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా సంప్రదాయ శిలాజ ఇంధనాలపై ఆధారపడటాన్ని క్రమంగా తగ్గిస్తోంది. భారతదేశ నాన్ ఫాసిల్ 2024 నవంబర్ నాటికి ఇంధన సామర్థ్యం 205.52 గిగావాట్లకు చేరుకొని గత 8.5సంవత్సరాలతో పోలిస్తే 396శాతం పెరిగింది. ఇది మొత్తం ఇంధన సామర్థ్యంలో 42శాతం కంటే అధికంగా ఉంది. ప్రపంచవ్యాప్తంగా, ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న దేశాల్లో సౌర శక్తిని ప్రోత్సహించడానికి భారతదేశం అంతర్జాతీయ సౌర కూటమి సహ-స్థాపన చేసింది. విద్యుత్ చట్టం 2003లోని నిబంధనలకు లోబడి పునరుత్పాదక ఇంధన ఉత్పత్తి, పంపిణీ ప్రాజెక్టుల కోసం ఆటోమేటిక్ విధానంలో నూరుశాతం ఎఫ్ డిఐలను అనుమతిస్తోంది. నేషనల్ గ్రీన్ హైడ్రోజన్ మిషన్ ఉక్కు, సిమెంట్, రసాయనాలు వంటి క్లిష్టమైన రంగాలను లక్ష్యంగా చేసుకుని గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి, ఎగుమతిలో భారతదేశాన్ని అగ్రగామిగా నిలపాలని లక్ష్యంగా పెట్టుకుంది. 2030నాటికి ఈ రంగంలో ?8 లక్షల కోట్ల పెట్టుబడులు రాబట్టి... 6లక్షలకు పైగా సృష్టించే దిశగా అడుగులు వేస్తోంది. సోలార్ పార్కుల అభివృద్ధికి కూడా భారత ప్రభుత్వం పలు కార్యక్రమాలను చేపట్టింది. ఇందులో భాగంగా 12 రాష్ట్రాల్లో 500 %వీఔ% లేదా అంతకంటే ఎక్కువ సామర్థ్యంతో 500 సోలార్ పార్కులు మంజూరుచేసింది. సోలారైజింగ్ అగ్రికల్చర్, గ్రామీణ విద్యుదీకరణ కార్యక్రమాల కోసం ఢావీ-ఖఖూఖవీ% వంటి కార్యక్రమాల ద్వారా శిలాజ ఇంధనాలపై ఆధారపడటాన్ని తగ్గించి, సౌరశక్తిని ప్రోత్సహిస్తోంది. సస్టైనబుల్ ఆల్టర్నేటివ్ టువర్డ్స్ అఫర్డబుల్ ట్రాన్స్‌పోర్టేషన్ లో భాగంగా కంప్రెస్డ్ బయో గ్యాస్ (సిబిజి) ఉత్పత్తి ప్లాంట్ల ఏర్పాటుకు చొరవ చూపుతోంది. ఆటోమోటివ్ ఇంధనంగా సిబిజిని వినియోగించేలా మార్కెట్ లో అందుబాటులోకి తెస్తోంది.

**ఏపిలో అతిపెద్ద రెన్యువబుల్ ఎనర్జీ ప్రాజెక్టు:**డీకార్బనైజ్డ్



ఎకానమీకి బెంచ్‌మార్క్ ని సెట్ చేస్తూ సస్టయినబుల్ ఎనర్జీలో ప్రపంచ అగ్రగామిగా అవతరించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతోంది. శిలాజేతర ఇంధన వనరుల నుండి 25గిగావాట్ల స్థాపిత సామర్థ్యంతో పునరుత్పాదక ఇంధనరంగంలో ఆంధ్రప్రదేశ్ గణనీయమైన ప్రగతిని సాధిస్తోంది. కర్నూలు జిల్లాలోని 1 గిగావాట్ అల్ట్రా మెగా సోలార్ పార్కు వంటి ప్రముఖ ప్రాజెక్టులతోపాటు కేంద్రప్రభుత్వం ఇటీవల 4గిగావాట్ల సామర్థ్యం గల 4సోలార్ పార్కులను ఏపిలో ప్రకటించింది. సాంప్రదాయేతర ఇంధన వనరుల రంగంలో భారీ పెట్టుబడులను ఆకర్షించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బలమైన ఫ్రేమ్‌వర్క్ ద్వారా ప్రయత్నాలు చేస్తోంది. హరిత ఆర్థిక వ్యవస్థతో పాటు సమగ్రమైన, స్వచ్ఛమైన ఇంధన పర్యావరణ వ్యవస్థను స్థాపించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో భాగంగా ప్రగతిశీల ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇటీవల "ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ %-% 2024ను ప్రకటించారు. 160 %+ఔ% పైగా పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని జోడించడం ఈ పాలసీ ప్రధాన లక్ష్యం. రెన్యువబుల్ ఎనర్జీ రంగంలో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు, 7.5 లక్షలమందికి ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగాలను సాధించాలన్నది మా లక్ష్యం. రాష్ట్రంలో 34 %+ఔ% సామర్థ్యంతో పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్రాజెక్ట్‌ల కోసం 29 స్థానాలను గుర్తించాం. సోలార్, విండ్, సోలార్-విండ్ హైబ్రిడ్ ప్రాజెక్ట్‌ల కోసం 80వేల ఎకరాల భూమిని ఏపి ప్రభుత్వం సర్వే చేసింది. జలవిద్యుత్ రంగంలో శ్రీశైలం, నాగార్జున సాగర్ డ్యామ్‌ల ప్రాజెక్టులు కీలక పాత్ర పోషిస్తున్నాయి. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ 5230 మెగావాట్ల సామర్థ్యంతో ప్రపంచంలోనే అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ రెన్యూవబుల్ ఎనర్జీ స్టోరేజ్ ప్రాజెక్ట్ కి కలిగి ఉంది. త్వరలో ఇది ప్రారంభానికి సిద్ధంగా ఉంది. ఒక్కొక్కటి 30 మెగావాట్ల సామర్థ్యంతో విశాఖపట్నం, కృష్ణపట్నంలో రెండు గ్రీన్ హైడ్రోజన్ హబ్ లను ప్రతిపాదించాం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంధన సామర్థ్య సూచిక 2023 దేశంలో 2వ స్థానంలో నిలచి అత్యుత్తమ పనితీరును కనబరిచింది. 2030నాటికి 18 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని సాధించాలని లక్ష్యంగా పెట్టుకుని ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నాం. చంద్రబాబునాయుడు గారి సమర్థ నాయకత్వంలో పునురుత్పాదక శక్తిలో ఏపిని అగ్రగామిగా నిలిపేందుకు కృషిచేస్తున్నట్లు మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.

# రంగం ఏదైనా.. భారతీయులదే విజయం



**దావోస్,**వ్యాపార, వాణిజ్య రంగాల్లో విజయం సాధించి... గ్లోబల్ ఎంటర్‌ప్రెన్యూర్లుగా ఎదిగే సత్తా భారతీయల్లో ఉందని..., ప్రపంచ ంలో అందరికీ అత్యంత ఆమోదయో గ్యమైన ఏకైక కమ్యునిటీగా భారతీయులు గుర్తింపు పొందారని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. దావోస్‌లో జరుగుతున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ (డబ్ల్యూఈఎఫ్) రెండో రోజున, భారత పరిశ్రమల సమాఖ్య(సీఐఐ) ప్రత్యేక సెషన్‌లో గ్రీన్ ఇండస్ట్రియలైజేషన్‌పై ముఖ్యమంత్రి ప్రసంగించారు. 100కు పైగా దేశాల్లో తెలుగువారు ఉన్నారని, తక్కువ సమయంలోనే ఇంతలా తెలుగువారు విశ్వవ్యాప్తం అవుతారని ఎవరూ ఊహించలేదన్నారు. మానవ వనరుల లభ్యత ఏపీకి ప్లస్ పాయింట్ అని, భారతీయ పారిశ్రామికవేత్తలు, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ నుంచి ఎంతోమంది ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు దోహదపడుతున్నారని, తమ ప్రతిభతో రాణిస్తున్నారని ముఖ్యమంత్రి అన్నారు.

**సరైన సమయంలో సరైన ప్రధాని** :"25 ఏళ్ల క్రితం బిల్ గేట్స్ ఇంటర్నెట్ ప్రవేశపెట్టారు. 1991లో భారత ప్రభుత్వం ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చింది. ఈ రెండింటిని అవకాశంగా తీసుకుని మేము రెండవ దశ సంస్కరణలు తీసుకొచ్చాం. ఫలితాలు వచ్చాయి. సరైన సమయమంలో దేశానికి సరైన వ్యక్తి ప్రధానిగా ఉన్నారు. మూడవ సారి నరేంద్ర మోదీ ప్రధాని అయ్యారు. చాలా దేశాల్లో రాజకీయ సందిగ్ధత ఉంది... కానీ భారతదేశంలో అది లేదు. పరిపాలనలో ఒక స్పష్టతతో వెళ్తున్నారు." అని చంద్రబాబు అన్నారు.

**నాటి సంస్కరణల ఫలితమే నేటి హైదరాబాద్** :నాడు తాను తెచ్చిన సంస్కరణలతో రెండున్నర దశాబ్ధాల్లో హైదరాబాద్ అభివృద్ధి చెందిందని, గ్రూప్ ఆఫ్ కాన్సెప్ట్ రూపొందించడంలో ట్రాక్ రికార్డ్ ఉందని, హైదరాబాద్ కూడా ఒక గ్రూప్ ఆఫ్ కాన్సెప్ట్ నగరం అయ్యిందని అన్నారు. దేశంలో నివాసయోగ్యానికి హైదరాబాద్ అత్యంత అనువైనం ప్రాంతంగా తీర్చిదిద్దామని అన్నారు. ఫార్మా, ఐటీ, ఫైనాన్స్, క్రీడలు, ఆసుపత్రులు ఇలా అన్ని రంగాల్లోనూ అభివృద్ధి సాధించిందన్నారు.

**వచ్చేది భారత యుగం** :GDP వృద్ధి రేటులో భారతదేశం అగ్రగామిగా ఉందని, ఇదే స్థాయిలో వృద్ధి నమోదు చేస్తామనే నమ్మకం ఉందన్నారు. 2028 నుంచి భారత యుగం ప్రారంభమవుతుందని చెప్పారు. భారతదేశాన్ని ప్రపంచంలో సూపర్ పవర్‌గా చేసేందుకే 'వికసిత్ భారత్ 2047' ప్రణాళికలను ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ అమలు చేస్తున్నారని, సుస్థిర ప్రభుత్వంతో కూడిన 'దార్శనికత కలిగిన నాయకుడు' మోదీ అని చంద్రబాబు ప్రశంసించారు. సంపద సృష్టిలో భారతీయులు అగ్రగామిగా ఎదగడం ద్వారా 2047 నాటికి భారత్ తొలి రెండు ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా నిలుస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

3వ పేజీలో

# డిప్యూటీ సీఎం అంశంపై ఎవరూ బహిరంగంగా మాట్లాడవద్దు: జనసేన కేంద్ర కార్యాలయం



అమరావతి: డిప్యూటీ సీఎం అంశం ఏపీ రాజకీయల్లో కలకలం రేపు తోంది. కూ టమి ప్రభుత్వ పాలన ప్రశాం ఓతంగా కొనసాగుతున్న తరుణంలో... నారా లోకేశ్ ను డిప్యూటీ సీఎం చేయా లంటూ కొం దరు టీడీపీ నేతలు చేసిన డిమా ండ్ చర్చనీయాంశంగా మారి ంది. ఈ డిమాండ్ లేవనెత్తు తున్న టీడీపీ నేతల సంఖ్య క్రమంగా పెరుగుతుండటంతో జనసేన నేతలు కూడా సీన్ లోకి ఎంటర్ అయ్యారు. లోకేశ్ ను డిప్యూటీ సీఎం చేయాలని టీడీపీ నేతలు కోరుకోవడంలో తప్పు లేదని... తమకు కూడా పవన్ ను సీఎంగా చూడాలని ఉందని వారు కౌంటర్ అటాక్ ఇచ్చారు. ఇప్పటికే ఈ అంశంపై దృష్టి సారించిన టీడీపీ హైకమాండ్ వివాదానికి ముగింపు పలికే విధంగా చర్యలు తీసుకుంది. ఈ అంశంపై ఎవరూ బహిరంగంగా మాట్లాడొద్దని పార్టీ నేతలకు ఆదేశాలు జరీ చేసింది. మరోవైపు ఇదే అంశంపై జనసేన కేంద్ర కార్యాలయం కూడా స్పందించింది. డిప్యూటీ సీఎం అంశంపై జనసేన నేతలు, కార్యకర్తలు బహిరంగంగా మాట్లాడొద్దని, సోషల్ మీడియాలో స్పందించవద్దని ఆదేశాలు జారీ చేసింది. ఇప్పటికైనా ఈ వివాదానికి ముగింపు పడుతుందేమో వేచి చూడాలి.

# స్వార్తి ప్రాజెక్టు ద్వారా జిల్లాలో ఎండు చేపల ఫ్యాక్టరీ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి



రాయల్ జర్నలిజం(బాపట్ల) జనవరి 21: నిజాంపట్నం హార్బర్ అభివృద్ధిలో భాగంగా ఎండు చేపల ఫ్యాక్టరీ ఏర్పాటుకు సమగ్ర ప్రణాళిక రూపొందించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. జిల్లాస్థాయి కమిటీ సమావేశం మంగళవారం స్థానిక కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. స్వార్తి ప్రాజెక్టు ద్వారా జిల్లాలో ఎండు చేపల ఫ్యాక్టరీ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కలెక్టర్ తెలిపారు. మారిటైం బోర్డు పరిధిలోనే హార్బర్ కు అనుసంధానంగా ఈ ప్రాజెక్టు ఏర్పాటు చేస్తామన్నారు. తీర ప్రాంతాల కారిడార్ లో ఎండు చేపల ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తే 500 మంది పొదుపు సంఘాలలోని మహిళా సభ్యులు జీవనోపాధి పొందుతారన్నారు. రెండు ఎకరాల భూమిని కేటాయించాలని అటవీ శాఖ అధికారులను ఆయన ఆదేశించారు. ఆ ప్రాంతంలో మడ అడవులు ఉన్నందున ప్రభుత్వానికి నివేదిక పంపాలని చెప్పారు. నిజాంపట్నం హార్బర్ ఫేజ్-2 కింద జరుగుతున్న అభివృద్ధి పనులకు మరికొంత భూమి కేటాయించాలని ఇప్పటికే మారి టైం బోర్డ్ ప్రతిపాదించిందన్నారు. మడ అడవులలోనే ఆ భూమిని కేటాయించే ప్రతిపాదనలో ఎండు చేపల ఫ్యాక్టరీ నిర్మాణానికి రెండు ఎకరాల భూమిని కేటాయించాలన్నారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పూర్తిస్థాయిలో సౌర విద్యుత్ ద్వారా రూపొందించిన ఫ్యాక్టరీ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. స్వార్తి ప్రాజెక్టు ద్వారా 90 శాతం రాయితీపై రూ.ఐదు కోట్ల నిధులను కేంద్ర ప్రభుత్వం కేటాయిస్తుందన్నారు. ఈ ప్రాజెక్టు నిర్మాణంతో మహిళలకు జీవనోపాధి మరింత పెరుగుతుందన్నారు. ఇక్కడ ఉత్పత్తి చేసే ఎండు చేపలు ఎలాంటి రసాయనాలు, ఉప్పు లేకుండా పూర్తిస్థాయిలో మరింత ఆరోగ్యకరమైనవిగా ఉంటాయని వివరించారు. ఇక్కడ ఉత్పత్తి చేసే ఎండు చేపలు స్థానిక వినియోగానికి, విదేశాల ఎగుమతులకు ఉపయోగపడతాయని చెప్పారు. మహిళలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందన్నారు. ప్రాథమికంగా రూపొందించిన నివేదికను ప్రభుత్వానికి పంపుతామన్నారు. భూమిని కేటాయిస్తే నిబంధనలను అనుసరిస్తూ ప్రాజెక్ట్ నిర్మాణంపై అధికారులు దృష్టి సారించాలని ఆయన పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో కమిటీలోని డి ఆర్ డి ఏ పద్మ, మత్స్య శాఖ సహాయ సంచాలకులు కృష్ణ కిషోర్, అటవీ శాఖ అధికారి భీమయ్య, మారి టైం బోర్డు అధికారులు, అనుబంధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM




# అసాంఘిక కార్యక్రమాలకు సూర్యలంక కేరాఫ్ ??

## అంతులేని భూకబ్జాలు.... అండగా నిలుస్తున్న నాయకులు?
## అధికారుల అసమర్థత ? రెచ్చిపోతున్న రిసార్ట్స్ నిర్వాహకులు!!...
## ఆ ప్రాంతం లో నివశించేందుకే హడలి పోతున్న స్థానిక మహిళలు....
## మందుబాబులు హల్చల్.... స్థానికుల గుండెల్లో జల్ జల్ ....




రాయల్ జర్నలిజం(బాపట్ల) జనవరి 21: బాపట్ల సూర్యలంక తీరం గొప్ప పర్యాటక కేంద్రంగా పేరు పొందింది. రాష్ట్ర నలుమూలల నుంచి కాకుండా పక్క రాష్ట్రాల నుంచి కూడా పర్యాటకులు ఈ సూర్యలంకకు వస్తుంటారు. స్థానికంగా ఉన్న చేపలు పట్టేవారు మరియు పర్యాటకుల సౌకర్యార్థం అక్కడ నివసించే జాలర్లకు ఆసరాగా ఉండేందుకు, స్థానిక పేదవారికి జీవనం కొరకు




కొన్ని షాపులు ఏర్పాటు చేయటం జరిగింది, అది ప్రభుత్వ స్థలమే అయినప్పటికీ పర్యాటకులకు మరియు స్థానికంగా చాపల వేటకు వేళ్ళేవారి కుటుంభాల వారికే కదా అని షాపులు ఏర్పాటు చేసుకున్నప్పటికీ నాయకులు మరి అధికారులు చూసి చూడనట్టు వ్యవహరించారు. అప్పట్లో షాపుల సంఖ్య చాలా తక్కువలో ఉండేవి. క్రమేపి పర్యాటకుల సంఖ్య పెరగడంతో ఆ ప్రాంతంలో షాపులు అసంఖ్య కూడా విపరీతంగా పెరిగిపోయింది. పేదల కోసం ప్రభుత్వం ఇచ్చిన ఇళ్ల పట్టాలను కొందరు వ్యాపారస్తులు ఆ పేదవారి వద్ద నుండి అతి తక్కువ ధరలకు కొనుగోలు చేసి ఆక్రమించుకొని వ్యాపారము చేసుకోను షాపులు, భోజనం హొటల్స్, కూల్ డ్రింక్ షాపులు వంటి అనేకమైన షాపులు ఏర్పాటు చేసుకొని, వ్యాపారం చేసుకొనువారికి భారీ రెట్లలో నెల వారీ అద్దెకు ఇవ్వటం జరుగుతుంది, మరి కొందరు పేదవారు తాము నివసించేందుకు ఇచ్చిన స్థలాలను సైతం నామమాత్రపు ధరలకు కొనుగోలు చేసి సరైన వసతులు లేనప్పటికీ, నియమ నిబంధనలను తుంగలో తొక్కి అడ్డగోలుగా అధిక ధరలకు అద్దెలకిస్తూ స్థానికుల ఇబ్బందులకు కారకులవుతున్నారు.

నిజానికి ఆ ప్రాంతంలో పేదవారికి ఇచ్చిన స్థలములో పేదవాడు నివాసం ఏర్పాటు చేసుకుని జీవిస్తున్న వారు చాలా తక్కువ సంఖ్యలో ఉన్నారు, నామమాత్రపు డబ్బులు చెల్లించి వారి పట్టాలు తీసుకొని లక్షల రూపాయలతో చేతులు మార్చుకున్న వారు కొందరు, మరికొందరు తక్కువ ధరలకు వచ్చిన స్థలంలో శాశ్వత



కట్టడాలు ఏర్పాటుచేసి అతిథి గృహములుగా మార్చి సొమ్ము చేసుకుంటున్న వారు మరికొందరు. మొత్తం మీద ఆ ప్రాంతంలో అనధికారకంగా పెద్ద రియల్ ఎస్టేట్ వ్యాపారం నడుస్తుందన్న నానుడి ఉంది. ఆ ప్రాంతంలో ఏర్పాటు చేసిన షాపులు మొదట్లో కేవలం 35 వేల రూపాయల వ్యయంతో నిర్మించుకున్న షాపులు నేడు రూ.7 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు ధర పలుకుతుంది. ఆ తీర ప్రాంతంలో ఆహార

పదార్థాలు, శీతల పానీయాలు, ఆహ్లాదకరమైన వస్తువులతో పాటు మద్యం విక్రయాలతో పాటు వ్యభిచారం కూడా విచ్చలవిడిగా జరుగుతు0దన్న వార్తలు లేకపోలేదు. మరి ఇంత జరుగుతున్నా ఏ అధికారికి ఇవి కనిపించడం లేదు. ఏ



నాయకుడు ఇవి పట్టించుకోరు, ఎందుకు అంటే నాయకులకు కావలసిన వారికి నాయకుల సిఫారసులు, కాసులకు కక్కుర్తి పడ్డ అధికారులు ధృతరాష్ట్రుల్లా వ్యవహరిస్తున్నారు. గతంలో పర్యాటకులు ఉదయం వచ్చి సాయంత్రం వరకు తమ కుటుంబ సభ్యులు స్నేహితులతో సరదా గడిపి ఆ ప్రాంతం లో నివసించే అవకాశం లేక సాయంత్రసమయానికి వారి స్వస్థాలములకు తిరుగు మొఖం పట్టేవారు. అది గమనించిన ప్రభుత్వం పర్యాటకుల అవసరార్థం పర్యాటకులు వేచి ఉండుటకు అనువుగా "హరిత రిసార్ట్స్" పేరుతో వసతి గృహాలను నిర్మించింది. అయితే క్రమేపి అక్కడ నివసించే అవకాశం ఉండటంతో పర్యాటకుల సంఖ్య విపరీతంగా పెరిగింది. వారంలో శని ఆదివారం లో పర్యాటకులు అధిక సంఖ్యలోనూ సోమవారం నుండి శుక్రవారం వరకు పర్యాటకులతో సాధారణ రద్దీ కనిపిస్తుంది. రాత్రి కూడా అక్కడ నివసించడానికి అనువుగా




ఉండటంతో క్రమేపి పర్యాటకుల రద్ది పెరిగిపోయి హరిత రిసార్ట్స్ లో రూములు కరువయ్యే పరిస్థితి నెలకొంది. అదిగమనించిన కొందరు బడా బాబులు నాయకుల అండదండలతో ప్రైవేట్ రిసార్ట్స్ ఏర్పాటుచేసి లక్షలు దోచుకుంటూ స్థానిక మహిళలను ఇబ్బందులకు గురిచేస్తు ఎవరికన్నా ఫిర్యాదు చేసినా తమపై కేసులు పెడతామని బెదిరింపులకు గురిచేస్తున్నారని వాపోయారు. ఎలానో తెగించి సదరు విషయం పై ఎన్నాళ్ళగానో విసిగి వేసారిన మహిళలు సోమవారం స్థానిక జిల్లా కలెక్టర్ నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కు




ఫిర్యాదు చేసినట్లు స్థానికులు వివరించారు. మరి స్పందన లో ఈ వ్యవహారం పై అధికారులలో ఏవిధమైన స్పందన కలుగుతుందో వేచి చూడాలి.

**సుర్యలంకలో జరిగుతున్న అవినీతి పై వరుస కథనాలు మీ "రాయల్ జర్నలిజం" దినపత్రికలో**

# బాపట్ల జిల్లా కలెక్టర్ గుర్తింపును దుర్వినియోగ పరుస్తున్న హ్యాకర్




రాయల్ జర్నలిజం(బాపట్ల) జనవరి 21: హ్యాకర్లు వివిధ ఫోన్ నెంబర్లతో జిల్లా కలెక్టర్ గుర్తి ంపును దు ర్వినియోగం చేస్తు న్నారని ప్రభుత్వ అధికారులు, ఉద్యో గులు, జిల్లా ప్రజలు అప్ర మత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొ న్నారు. గుర్తుతెలియని వ్యక్తులు కలెక్టర్ గారి ఫోటో, గుర్తింపు చిహ్నా లతో ఎవరికైనా ఎలాం టి సందేశాలు వచ్చినా స్పందించరాదని తెలిపారు. హ్యాకర్లు కలెక్టర్ గుర్తింపును దుర్వినియోగం చేస్తూ 094724297132 ఈ నెంబర్ నుండి కొందరికి మెసేజ్లు వెళ్లాయన్నారు. ఈ నేపథ్యంలో ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గుర్తు తెలియని వ్యక్తుల నెంబర్లతో ఎలాంటి సమాచారం వచ్చిన తక్షణమే పోలీసులకు ఫిర్యాదు చేయాలని ఆయన కోరారు.

# రాబోవు రోజుల్లో జిల్లాలో యాక్సిడెంట్స్ సంఖ్యను జీరో కు తీసుకువచ్చేందుకు అందరు కృషి చెయ్యాలి: జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్

## గుర్తించిన బ్లాక్ స్పాట్ లలో వెంటనే నివారణ చర్యలు తీసుకోవాలి
## ప్రమాదాల సమయం లో క్షతగాత్రులకు సహాయపడే వారికి ఎటువంటి ఇబ్బందులు కలిగించ వద్దు.
## ప్రమాదాలలో గాయపడిన క్షతగాత్రులకు సహాయపడే గుడ్ సమరితన్ లకు రూ. 5,000/- ఆర్థిక సహాయం

రాయల్ జర్నలిజం(బాపట్ల) జనవరి 21: జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్ అధ్యక్షతన ఈరోజు కలెక్టరేట్లో జిల్లా రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ యాక్సిడెంట్స్ డేటాను పరిశీలించి ప్రమాదల నివారణకు పలు సూచనలు చేశారు. 2023 వ సంవత్సరం లో జిల్లాలో 567 యాక్సిడెంట్స్ జరగగా, 2024 వ సంవత్సరం 522 యాక్సిడెంట్స్ జరిగాయనని గణాంకాలని బట్టి తెలుస్తుందని, ఈ సంఖ్య జీరో కు తీసుకువచ్చేందుకు అందరు కృషి చెయ్యాలని అన్నారు. గుర్తించిన బ్లాక్ స్పాట్ లలో వెంటనే నివారణ చర్యలు తీసుకోవాలని నేషనల్ హై వే, ఆర్ అండ్ బి మరియు మునిసిపల్ అధికారులను ఆదేశించారు. ప్రమాదాల సమయం లో క్షతగాత్రులకు సహాయపడే వారికి ఎటువంటి ఇబ్బందులు కలిగించ వద్దని మెడికల్



మరియు పోలీస్ అధికారులను కోరారు. అలాగే ప్రమాదాలలో గాయపడిన క్షతగాత్రులకు సహాయపడే గుడ్ సమరితన్ లకు రూ. 5,000/- ఆర్థిక సహాయం అందించ బడుతుందని, ఈ విషయం ప్రజలకు తెలియజేయాలని అధికారులను కోరారు. హిట్ అండ్ రన్ యాక్సిడెంట్ల బారిన పడిన వారికి అందించే ఆర్థిక సహాయం వెంటనే వారికి అందేలా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రహదారి భద్రత లో భాగస్వాములు అయిన పోలీస్, రవాణా, మెడికల్ అండ్ హెల్త్ మరియు ఇంజనీరింగ్ డిపార్టుమెంట్స్ కలిసి పనిచెయ్యాలని కోరారు. ఈ సమావేశం లో అడిషనల్ ఎస్. పి. విఠలేశ్వర్, డిస్ట్రిక్ట్ ట్రాన్స్పోర్టు ఆఫీసర్ టి.కె.పరంధామ రెడ్డి, డి ఎం అండ్ ఎచ్ ఓ ఎస్. విజయమ్మ, బాపట్ల, చీరాల, రేపల్లె డి.ఎస్.పి లు, బాపట్ల, చీరల, అద్దంకి మునిసిపల్ కమిషనర్స్, నేషనల్ హై వే అధికారులు, ఆర్ అండ్ బి అధికారులు, ఆర్.టి.సి డిపో మేనేజర్, బాపట్ల మరియు రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు

రాయల్ జర్నలిజం ROYAL JOURNALISM

# ఆంధ్రప్రదేశ్ ను క్రీడాంధ్రప్రదేశ్ గా మార్చడమే లక్ష్యంగా స్పోర్ట్స్ అథారిటీ కృషి చేస్తుంది..

## అభివృద్ధిలో ఎమ్మెల్యే ఏలూరి నెంబర్ వన్
## ఏలూరి ఫిట్ నెస్ సెంటర్ ను సందర్శించిన రవి నాయుడు
## గ్రీన్ స్పార్క్ ఫౌండేషన్ ఏలూరి ఫిట్నెస్ కరపత్రం ఆవిష్కరించిన రవి నాయుడు




రాయల్ జర్నలిజం(బాపట్ల) జనవరి 21: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని క్రీడాంధ్రప్రదేశ్గా మార్చడమే లక్ష్యంగా క్రీడాభివృద్ధికి ప్రభుత్వం, స్పోర్ట్స్ అథారిటీ కృషి చేస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ అనిమిని రవి నాయుడు పేర్కొన్నారు. మంగళవారం స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ ఎమ్మెల్యే ఏలూరి క్యాంప్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేసిన ఏలూరి ఫిట్నెస్ సెంటర్ ను, నూతనంగా నిర్మిస్తున్న ఓపెన్ జిమ్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయం ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా శ్రేయస్సు లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. ప్రత్యేకమైన యంత్రాంగంతో వివిధ విభాగాలు పనిచేయడం అందరికీ ఆదర్శం అన్నారు. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తన క్యాంపు కార్యాలయంలో వివిధ విభాగాలకు ప్రత్యేక ఉద్యోగులు ఏర్పాటు చేసి ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉంటూ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే ఏలూరి ముందు చూపు ప్రణాళికతో నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అగ్రగామిగా నిలుపుతున్నారని కొనియాడారు. ఆయన ముందు చూపు ప్రజాసేవతో జాతీయ యువ ఆదర్శ ఎమ్మెల్యే, విజనరీ లీడర్ అవార్డులు ఆయన సొంతమయ్యాయన్నారు. ఎమ్మెల్యే ఏలూరి ప్రజలతో మమేకమయ్యే తీరు అభివృద్ధికి వేస్తున్న బాటలు యువతను ప్రోత్సహిస్తున్న తీరు ఆదర్శంగా నిలుస్తుందన్నారు.

**ఏలూరు యూత్ ఫిట్నెస్ పోస్టర్ ఆవిష్కరణ...**

ఎమ్మెల్యే ఏలూరి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మంత్రులు అనగాని సత్యప్రసాద్ గొట్టిపాటి రవికుమార్లు చే ప్రారంభించనున్న ఏలూరి యూత్ ఫిట్నెస్ సెంటర్ ప్రారంభోత్సవ కరపత్రాన్ని రవి నాయుడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిట్నెస్ సెంటర్ కరపత్రం ఆవిష్కరించడం చాలా ఆనందంగా ఉందన్నారు.నియో జకవర్గంలో ప్రజలకు కార్యకర్తలకు తన క్యాంప్ కార్యాలయంలో ఏలూరి యూత్ ఫిట్నెస్ సెంటర్ ను ఏర్పాటు చేసి అందరి ఆరోగ్యం కోసం పనిచేయడం గొప్ప విషయం అన్నారు. అనునిత్యం ప్రజల కోసం పరితపిస్తూ ప్రజాసంక్షేమా నికి ఎమ్మెల్యే ఏలూరి పెద్దపేట వేస్తున్నారని పేర్కొన్నారు. ప్రతినెల పేదలకు ఉచితంగా కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తూ కంటి ప్రదాతగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. మారుతున్న కాలానుగుణంగా ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని , ఒత్తిడిని ఎదగమించేందుకు ప్రత్యేకంగా ఫిట్నెస్ సెంటర్ ను ఏర్పాటు చేయడం ఏలూరి కే సాధ్యమైంది అన్నారు. పర్చూరు నియోజకవర్గ గ్రామీణ యువతను శారీరకంగా మానసికంగా దృఢంగా ఉంచేందుకు ఈ ఫిట్నెస్ సెంటర్ ఎంతగానో దోహదం చేస్తుందన్నారు. ప్రత్యేకంగా యువతకు ఉచిత శిక్షణ వైద్య పరీక్షలు వెల్నెస్ సెంటర్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. సామాజిక శ్రేయస్సు కోసం యువతకు ప్రాధాన్యతనిచ్చేలా వారిలో ఐక్యమత్యాన్ని పెంపొంది ంచేందుకు ఈ ఫిట్నెస్ సెంటర్ కీలకం కానుందన్నారు. ప్రతి ఒక్కరి ఆరోగ్యం కోసం ఎమ్మెల్యే ఏలూరి సాంబన్న చేస్తున్న కృషి అందరికి ఆదర్శం అన్నారు. ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయం రాష్ట్రానికే ఆదర్శంగా నిలుస్తుందని ప్రత్యేకంగా ప్రతినిత్యం క్యాంపు కార్యాలయానికి వచ్చే ప్రజలకు కార్యకర్తలకు నాయకులకు నిత్యం అన్నదానం నిర్వహించడం శుభ పరిణామం అన్నారు.

**క్యాంపు కార్యాలయ సందర్శన...**

ఎమ్మెల్యే ఏలూరి క్యాంప్ కార్యాలయంలో పలు విభాగాలను స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ రవి నాయుడు పరిశీలించారు. కార్యాలయంలో వివిధ విభాగాలకు సంబంధించిన ఫైళ్ల ను వాటి నిర్వహణను అడిగి తెలుసుకున్నారు. అలాగే సీఎం ఆర్ఎఫ్ విభాగం పనితీరును అడిగి తెలుసుకున్నారు.



**ఎమ్మెల్యే సిఫార్సు లేఖలకు స్పందన....**

ఎమ్మెల్యే ఏలూరి ఆదేశాల మేరకు పర్చూరులో ఎన్టీఆర్ క్రీడా వికాస కేంద్రం అభివృద్ధికి, కారంచేడు రామానాయుడు స్టేడియం కాంపౌండ్ వాల్, వాకింగ్ ట్రాక్ నిర్మాణం పనులకు సంబంధించి వినతి పత్రాలను చైర్మన్ కు కార్యాలయ ప్రతినిధులు అందజేశారు. తక్షణమే నిధులు మంజూరు చేసి క్రీడాభివృద్ధికి పాటుపడతానన్నారు. ఎమ్మెల్యే ఏలూరి ఆదేశాల మేరకు ఇప్పటికే పర్చూరు ఎన్టీఆర్ క్రీడా వికాస కేంద్రానికి నిధులు మంజూరు చేశానని మిగిలిన పనులను వెంటనే పూర్తిచేసేలా నిధులు మంజూరు చేస్తానని పేర్కొన్నారు.

**రవి నాయుడు కు ఘన స్వాగతం..**


ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయానికి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ అనిమిని రవి నాయుడుకు తెలుగు యువత నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రవి నాయుడుని పూలమాలలో శాలువాలతో సత్కరించారు.



# జాతీయ రహదారుల భూసేకరణ వేగవంతంగా పూర్తి చేయాలి



రాయల్ జర్నలిజం(బాపట్ల) జనవరి 21: రాష్ట్రంలో జాతీయ రహదారుల భూసేకరణ వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మంగళవారం అమరావతి సచివాలయం నుండి జాతీయ రహదారుల నిర్మాణాలకు అవసరమైన భూసేకరణపై జిల్లా కలెక్టర్ తో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన




కార్యదర్శి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్రంలో 20 జిల్లాలలో 87 జాతీయ రహదారులు ప్రభుత్వం మంజూరు చేయడం జరిగిందని ఆయన అన్నారు. రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణాలకు అవసరమైన భూసేకరణ చేయడానికి అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. రాష్ట్రంలో జాతీయ రహదారి నిర్మాణాల భూసేకరణ కు నిధుల కొరత లేదని ఆయన అన్నారు. బాపట్ల జిల్లా నుండి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి మాట్లాడుతూ బాపట్ల జిల్లాలో రెండు జాతీయ రహదారులు మంజూరు అయ్యాయన్నారు. జిల్లాలో ఓడరేవు -పిడుగురాళ్ల 167ఏ జాతీయ రహదారి మరియు బెంగుళూరు- విజయవాడ జాతీయ రహదారి 544జి పనులకు భూసేకరణ చేపట్టడం జరిగిందని ఆయన అన్నారు. రెండు జాతీయ రహదారులకు సంబంధించి మిగిలిన 3.5 కిలోమీటర్ల రహదారులకు భూసేకరణ అవార్డు పాస్ చేయడం జరిగిందని ఆయన అన్నారు. జాతీయ రహదారుల నిర్మాణాల కోసం అవార్డు పాస్ చేసిన భూములకు సంబంధించి నష్టపరిహారం 10 రోజుల్లో రైతులకు చెల్లించడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. బాపట్ల నుండి జిల్లా కలెక్టర్ తో జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్ జిల్లా రెవెన్యూ అధికారి జి .గంగాధర్ గౌడ్పాల్గొన్నారు.

# మేజర్ జనరల్ అజయ్ మిశ్రా ఉమ్మడి గుంటూరు జిల్లా పర్యటన విజయవంతం

రాయల్ జర్నలిజం(బాపట్ల) జనవరి 21: ఆంధ్రప్రదేశ్ పర్యటనలో భాగంగా గుంటూరు విచ్చేసిన హెడ్ క్వార్టర్స్ తెలంగాణ ఆంధ్ర జనరల్ ఆఫీసర్ కమాండింగ్ మేజర్ జనరల్ అజయ్ మిశ్రాను బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు, ఉమ్మడి గుంటూరు జిల్లా కో ఆర్డినేషన్ కమిటీ అధ్యక్షులు సుంకర శేషగిరి రావు మరియు సెక్రటరీ నరసింహం మర్యాదపూర్వకంగా కలిసి, తమ పరిధిలో మాజీ సైనికులు ఎదుర్కొంటున్న కొన్ని సమస్యలను జీ.ఓ.సి మేజర్ జనరల్ అజయ్ మిశ్రా కు వివరించారు. మొదటిగా జనరల్ అజయ్ మిశ్రా వార్ మెమోరియల్ స్థూపానికి నివాళులు అర్పించారు. అనతరం ఉమ్మడి గుంటూరు జిల్లా సైనిక్ వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీమతి గుణ షీలా, మాజీ సైనికులు, విడోస్ మరియు వార్ విడోస్ యొక్క సంక్షేమం కోసం తీసుకుంటున్న



చర్యలను జనరల్ మిశ్రా కి వివరించారు. అదేవిధంగా జిల్లా సైనిక్ వెల్ఫేర్ ఆఫీసు ఆవరణలో నూతనంగా నిర్మించబోతున్న సైనిక్ ఆరామ్ ఘర్ ప్రదేశాన్ని పరిశీలించి జిల్లా సైనిక్ వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీమతి గుణ షీలా కు కొన్ని సూచనలు సలహాలను ఇచ్చారు. తాసా క్యాంటీన్ మేనేజర్ శంకరయ్య ఆధ్వర్యంలో క్యాంటీన్ ను పరిశీలించి, క్యాంటీన్ ను చక్కగా నిర్వహిస్తున్నందుకు అభినందనలు తెలియ జేశారు. ఇ.సి.హెచ్.ఎస్ ద్వారా అందుతున్న వైద్య విధానం పై మాజీ సైనికులు లేవనెత్తిన కొన్ని సమస్యలకు గుంటూరు పాలిక్లినిక్ ఇన్చార్జి కల్నల్ సుధాకర్ పరిష్కారాలు తెలియ జేయగా మిగతా సమస్యలను పై స్థాయిలో చర్చించి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటానని మేజర్ జనరల్ మిశ్రా హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కల్నల్ దాసు, జెడ్.ఎస్.బి సూపరింటెండెంట్ ఆనందరావు, జెడ్.ఎస్.బి సిబ్బంది, తెనాలి అసోసియేషన్ ప్రెసిడెంట్ మహారాజు, వివిధ సంఘాల మాజీ సైనికులు మరియు విడోస్ పాల్గొన్నారు.

# రంగం ఏదైనా.. భారతీయులదే విజయం

**సర్ణాంధ్ర - 2047 విజన్** :స్వర్ణాంధ్ర %-% 2047 విజన్ రోడ్మ్యాప్లో భాగంగా రాష్ట్రంలో అమలు చేస్తున్న పది మార్గదర్శక సూత్రాలను ముఖ్యమంత్రి వివరించారు. కాస్ట్ ఆప్టిమైజేషన్, పర్యావరణ సమతుల్యతపై దృష్టి పెట్టి గ్లోబల్ గ్రీన్ హైడ్రోజన్, ఫ్యూయల్ మార్కెట్లలో ఆంధ్రప్రదేశ్ను అగ్రగామిగా చేస్తున్నామని, కాకినాడ వంటి పటిష్టమైన ఓడరేవుల ద్వారా ప్రపంచానికి గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తులను ఎగుమతి చేయడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు. స్వర్ణాంధ్ర %-% 2047 విజన్ రూపకల్పనలో టాటా సన్స్ చైర్మన్ ఎన్. చంద్రశేఖరన్ మార్గనిర్దేశాన్ని మరిచిపోలేమన్నారు.

**అమరావతిలో గ్లోబల్ లీడర్షిప్ సెంటర్** :భవిష్యత్ నాయకులను సిద్ధం చేయడానికి అమరావతిలోని గ్లోబల్ లీడర్షిప్ సెంటర్ దోహదపడుతుందన్నారు. నాయకత్వ వికాసాన్ని పెంపొందించడానికి స్విట్జర్లాండ్కు చెందిన ఐఎండీ బిజినెస్ స్కూల్, జీఎల్సీ మధ్య అవగాహన కలిగిందన్నారు. సంక్లిష్ట సమస్యలను పరిష్కరించడానికి, దైనందిన జీవితాన్ని మెరుగుపరచడానికి ఏఐ, రియల్ టైమ్ డేటా వంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాల్సిన అవసరాన్ని చంద్రబాబు వివరించారు. భారతదేశం అందించిన సేంద్రియ వ్యవసాయం ప్రపంచ సమాజానికి ఒక వరంగా చంద్రబాబు పేర్కొన్నారు. పీ4 మోడల్ ద్వారా ప్రభుత్వ-ప్రైవేటు-పబ్లిక్ భాగస్వామ్యాన్ని ఇటు పాలనలోనూ తీసుకువచ్చామని చెప్పారు. హరిత పారిశ్రామికీకరణ, డీప్-టెక్ ఇన్నోవేషన్, సమ్మిళిత నాయకత్వంపై దృష్టి సారించామని చెప్పారు.

**గ్రీన్ ఎనర్జీ-గ్రీన్ హైడ్రోజన్ హబ్గా ఏపీ** : రాష్ట్రాన్ని గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్కు గ్లోబల్ హబ్గా మార్చడానికి కృషి చేస్తున్నట్టు చంద్రబాబు చెప్పారు. ఇంధన సంస్కరణలు కూడా సుస్థిర అభివృద్ధికి ఒక ఉదాహరణగా తెలిపారు. 1999లో రాష్ట్రంలో విద్యుత్ సంక్షోభం ఎదుర్కొంటున్న సమయంలో సాహసోపేతమైన విద్యుత్ సంస్కరణలను ప్రవేశపెట్టి విజయం సాధించనని గుర్తు చేశారు. నాడు దేశం తీవ్రమైన విద్యుత్ కొరతను ఎదుర్కొంది, పరిశ్రమలు మూసివేయవలసి వచ్చిందని.. కొన్ని సవాళ్లు-భయాలు ఉన్నప్పటికీ క్లిష్టమైన సంస్కరణలను చేపట్టానని... ఆనాటి సంస్కరణల వల్ల తన రాజకీయంగా నష్టం కలిగించిందని, అయితే ఆ నిర్ణయాలతో ఇప్పుడు ప్రయోజనాలు పొందుతున్నామనే సంతృప్తి ఉందన్నారు. అలాగే సౌర, పవన విద్యుత్ ఉత్పత్తిలో గణనీయమైన పురోగతిని సాధించామని, ఇంధన ఖర్చులు తగ్గించగలిగామని అన్నారు.

**మిషన్ మోడ్లో క్లీన్ ఎనర్జీ పాలసీ అమలు** :సుస్థిర లక్ష్యాలను సాధించేందుకు మిషన్-మోడ్ విధానంతో ఆంధ్రప్రదేశ్ను క్లీన్ ఎనర్జీ హబ్గా మార్చాలనేది తన ఉద్దేశంగా ముఖ్యమంత్రి చెప్పారు. 2030 నాటికి 500 %వీఔ% పునరుత్పాదక విద్యుత్ను, 500 మిలియన్ మెట్రిక్ టన్నుల గ్రీన్ ఎనర్జీని ఉత్పత్తి చేయడానికి ఇంధన రంగంలో 115 బిలియన్ డాలర్ల భారీ పెట్టుబడులను ఆకర్షించామని, ఇది జాతీయ లక్ష్యంలో 30 శాతంగా చెప్పారు.

**ఏపీలో భారీ గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టులు**:భారతదేశ పునరుత్పాదక ఇంధన ఆశయాలను వేగంగా సాధించేలా జాయింట్ వెంచర్గా నెలకొల్పుతున్న 21 బిలియన్ డాలర్ల విలువైన గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టును ఇటీవల ప్రధానమంత్రి విశాఖపట్నంలో శంకుస్థాపన చేశారని ముఖ్యమంత్రి చెప్పారు. అదనంగా, బయో ఫ్యూయల్ రంగంలో రిలయన్స్ రూ. 65 వేల కోట్ల పెట్టుబడులు ఏపీలో పెడుతోందని అన్నారు.

**ప్రజల చెంతకు సాంకేతిక పురోగతులు**:ఓపజల్నే విద్యుత్ ఉత్పత్తిదారులుగా చేసేలా రూఫ్టాప్ సౌర విద్యుత్ ఏర్పాటును, కర్బన ఉద్గారాలను తగ్గించడానికి నెట్ జీరో లక్ష్యంగా ఎలక్ట్రిక్ వెహికల్ను ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. డ్రోన్ సాంకేతికతను వ్యవసాయరంగ అభివృద్ధికి వినియోగిస్తున్నామని అన్నారు.

**పారిశ్రామికవేత్తలకు మద్దతు:** స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అనేది తమ విధానమని, పారిశ్రామిక వేత్తలకు, ఇంధన వ్యయాలను మరింత తగ్గించేలా నిరంతర పరిశోధనలు - అభివృద్ధికి తమ మద్దతు ఉంటుందని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. తన ప్రసంగంలో 1995 నుంచి నేటి దాకా సీఐఐతో తనకున్న సుదీర్ఘ అనుబంధాన్ని ముఖ్యమంత్రి గుర్తు చేసుకున్నారు. అలాగే... పేదరికం, సమాజంలో అసమానతలను రూపుమాపడానికి కార్పొరేట్ సంస్థలు, అధిపతులు ముందుకొచ్చి బాధ్యత తీసుకోవాలని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# కమీషనర్ నిరంతరం పారిశుధ్య తనిఖీలు



మండపేట:మండపేట పట్టణ సుందరీకరణ లో భాగంగా నిరంతరం పారిశుధ్య తనిఖీలు నిర్వహిస్తున్నట్లు మండపేట పురపాలక సంఘం కమిషనర్ టివి రంగారావు పేర్కొన్నారు. మండపేట పురపాలక సంఘ కమీషనరు టి.వి.రంగారావు మంగళవారం ఉదయం వార్డులలో పారిశుధ్య తనిఖీ పర్యవేక్షణలో భాగంగా మెయిన్ రోడ్డు రాజారత్న జంక్షన్ లలో పర్యటించారు. రాజారత్న జంక్షన్ దగ్గర ఉన్నా చాందిని టిఫిన్ సెంటర్ వద్ద రోడ్డు పై చెత్త వేశారు. ఆ టిఫిన్ సెంటర్ యజమానికి స్పాట్ ఫైన్ రూ.200/-లు విధించారు. కమీషనర్ టి.వి. రంగారావు మాట్లాడుతూ పట్టణ పరిధిలో దుకాణాలు వ్యాపార సముదాయాల వద్ద చెత్త చెదరాలను పారవేయకుండా పరిశుభ్రతను పాటించాలని కోరారు. ఈ కార్యక్రమం లో మునిసిపల్ డి ఈ శ్రీనివాస్, శానిటేషన్ కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు.

# నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా మనోజ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



అనపర్తి(: అనపర్తి నియోజకవర్గ ఎన్డీఏ కూటమి కార్యకర్తలు,నాయకులకు జనవరి23న తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ జన్మదిన పురస్కరించుకుని నిర్వహించే రక్తదాన శిబిరంలో పాల్గొనాలని అనపర్తి నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ నల్లమిల్లి మనోజ్ రెడ్డి కోరారు. 23 వ తేది గురువారం తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి,మంత్రి వర్యులు నారా లోకేష్ జన్మదిన శుభ సందర్బంగా పాలమూరు శ్రీ దేవి కళ్యాణమండపంలో ఉదయం 8 గంటలకు మెగా రక్తదాన శిబిరం మన నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి నల్లమిల్లి మనోజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబడినది.కావున మన ఎన్డీఏ నాయకులు,కార్యకర్తలు అందరూ గురువారం ఉదయం 8 గంటలకు అందరూ ఈ మెగా రక్త దాన శిబిరం లో పాల్గొని రక్త దానం చేయవలసిందిగా పిలుపునిచ్చారు.

# సి.సి.రోడ్లు, డ్రైనేజీ నిర్మాణం పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన



మండపేట: రాష్ట్రంలో గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం దృష్టి సారించిందని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వర రావు పేర్కొన్నారు. కపిలేశ్వరపురం మండలంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నుండి సెకెండ్ ఫేజ్ లో ఒక కోటి 70 లక్షల రూపా యలు మంజూరు అయ్యా యని తెలిపారు. కోరుమిల్లి, వాకతిప్ప, నాగులచెరువు, అంగర గ్రామలలో సి.సి.రోడ్లు, డ్రైనేజీ పనుల నిర్మాణనికి మంగళ వారం ఆయన భూమి పూజ చేశారు.కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని, రాష్ట్రం లోటు బడ్జెట్‌లో ఉన్నప్పటికీ పెద్ద ఎత్తున నిధుల కేటాయిస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.గత వైసీపీ పాలనలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు పక్కదారి పట్టి, గ్రామల అభివృద్ధికి నోచుకోలేదని వేగుళ్ళ విమర్శించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , మానవ వనరుల అభివృద్ధి శాఖా మంత్రి నారా లోకేష్ సహకారంతో నియోజకవర్గానికి మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేయాలన్న సంకల్పంతోనే పనిచేస్తున్నామన్నారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లోనూ అభివృద్ధి పరిచేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, మండల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు కృషితో విశాఖ ఉక్కుకు ఆర్థిక భరోసా



మండపేట: ఉత్తరాంధ్రకే గాక యావత్తు ఆంధ్రరాష్ట్రానికి మణిహారం విశాఖ ఉక్కు కర్మాగారామని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు పేర్కొన్నారు. వేలాదిమంది తెలుగువారు కలసి వీరోచిత పోరాటాలు, త్యాగాలు చేసి సాధించుకున్న సంస్థ విశాఖ స్టీల్ ప్లాంట్ పునరుజ్జీవింపజేయడానికి ప్రధాని మోది సహకారంతో ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ లు అన్ని విధాలా సహకారం అందిస్తుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హస్తీన పర్యటనకు వెళ్లి వచ్చిన ప్రతీసారి ఆంధ్రప్రదేశ్ కు కేంద్రం గుడ్ న్యూస్ చెప్తునే ఉందన్నారు. నేడు ఆర్థిక సంక్షోభంలో పూడుకుపోయిన విశాఖ స్టీల్ ప్లాంట్ ను కాపాడేందుకు రూ.11,440 కోట్లు ఆర్థిక ప్యాకేజిని ఇచ్చేందుకు కేంద్ర ఆర్థిక వ్యవహారాల క్యాబినేట్ కమిటీ ఆమోదముద్ర వేసిందన్నారు. విశాఖ ఉక్కును ప్రైవేటుపరం చేసి, ఉక్కు ఆస్తులను అమ్ముకోవాలని జగన్ రెడ్డి ప్రయత్నిస్తే విశాఖ ఉక్కును ఏ విధంగా పరిరక్షించాలని చంద్రబాబునాయుడు ఆహర్నిశలు శ్రమిస్తున్నారని అన్నారు. ఉక్కు కర్మాగారానికి రికార్డ్ స్థాయిలో లాభాలు వచ్చేలా తెలుగుదేశం ప్రభుత్వం కృషి చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ విషయాన్ని 2002లో అప్పటి కేంద్ర ప్రభుత్వం స్పష్టంగా పేర్కొనడం జరిగిందన్నారు. అప్పుడు నష్టాల్లో ఉన్నప్పుడు కాపాడిందన్నారు. నేడు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో నుంచి స్టీల్ ప్లాంట్ ను గట్టెక్కించింది చంద్రబాబు నాయుడేనని అన్నారు. ఈ వైసీపీ నాయకులు ఎంత దుష్ప్రచారం చేసినా వారి మాటలను వినే పరిస్థితుల్లో రాష్ట్రప్రజలు లేరని ఎమ్మెల్యే వేగుళ్ళ పెర్కొన్నారు.

# క్యాట్ ఒలింపియాడ్‌లో శ్రీ చైతన్య స్కూల్ ప్రతిభ



మండపేట: ఇటీవల రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన క్యాట్ ఒలింపియాడ్ 2 దశ పోటీ పరీక్షలో తాపేశ్వరం శ్రీ చైతన్య స్కూల్ సి బ్యాచ్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. 11 మంది విద్యార్థులు నగదు బహుమతి గెలుపొందరని స్కూల్ ప్రిన్సిపాల్ లక్ష్మి నారాయణ పేర్కొన్నారు.ఈ సందర్భంగా మంగళవారం ఏర్పాటు చేసిన అభినందన సభలో ఆయన ప్రసంగించారు. తమ విద్యార్థులు రాజమండ్రి లో జరిగిన పరీక్ష కేంద్రం లో రెండవ దశ పరీక్షకు హాజరైన 110 మంది విద్యార్థులు బంగారు పథకాలు ప్రశంసా పత్రాలు కైవసం చేసుకున్నారని పేర్కొన్నారు. రీజినల్ ఇన్చార్జి నరేష్ మాట్లాడుతూ తమ పూర్తి స్థాయి ఐ ఐ టి శిక్షణ ద్వారా విద్యార్థులు ఒలింపియాడ్ పోటీ పరీక్షలలో రాణిస్తున్నారని పేర్కొన్నారు. మాథ్స్, ఫిజిక్స్ కెమిస్ట్రీ విభాగాలలో రాణించడం హర్షణీయమని ఎగ్జిక్యూటివ్ ఏ జి మ్ సురేష్ అన్నారు.ఈ కార్యక్రమంలో డీన్ రాఘవరెడ్డి, సి ఇన్చార్జి మల్లికార్జున్ పాల్గొన్నారు.

# గాణల రామ్మూర్తి 133వ జయంతి వేడుకలు



మండపేట: గాణాల రామ్మూర్తి 133వ జయంతి వేడుకలు మండపేట పట్టణ మండల విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో మంగళ వారం నిర్వహించారు. మండపేట శ్రీ కామాక్షి ఏకాంమేశ్వర స్వామి ఆలయం వద్ద గల కమ్యూనిటీ హాల్ లో శ్రీ రామ్మూర్తి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు .ఈ జయంతి వేడుకల్లో మండపేట పట్టణ మండల విశ్వబ్రాహ్మణ లు పాల్గొన్నారు . ఈ సందర్భంగా విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు మాట్లాడుతూ గాణాల శ్రీ రామ్మూర్తి విశ్వబ్రాహ్మణ కులంలో పుట్టి విశ్వబ్రాహ్మణ కులానికి మంచి పేరు తెచ్చారని తెలిపారు. బ్రిటిష్ కాలంలో 1932లో ఆనాటి ఉమ్మడి మద్రాస్ కాలంలో విశ్వబ్రాహ్మణ కులంలో జన్మించిన గానాల రామ్మూర్తి బ్రిటిష్ కాలంలో ఎమ్మెల్సీగా పనిచేసిన విశ్వబ్రాహ్మణ తొలి వ్యక్తిగా ఘనత ఈయనకు చెందిందని కొనియాడారు .ఆనాటి బ్రిటిష్ కాలంలో ఓసీలుగా ఉన్న వారిని బీసీలుగా చేయాలని కృషిచేసి బీసీ రంగంలో ప్రాముఖ్యత ఇవ్వాలని విశ్వబ్రాహ్మ ణులను బిసి వర్గీకరణ చేసిన ఘనత రామ్మూర్తి చెందిందని పేర్కొన్నారు.విశ్వ బ్రాహ్మణ కులానికి అరుదైన గౌరవం తెచ్చా రని కొనియాడారు .ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు వీర మల్ల శ్రీనివాసు, శ్రీ కామాక్షి వడ్రంగి యువజన సంఘం అధ్యక్షులు గోడి సుబ్రహ్మణ్యం,గౌరవ సభ్యులు వేముల శ్రీరామ్ మూర్తి,పట్నాల శ్రీనివాసు, మాజీ జిల్లా టైలర్స్ అసోసియేషన్ జిల్లా సెక్రెటరీ దార్ల జేజిబాబు, కార్పెంటర్స్ సంఘం మాజీ అధ్యక్షులు కోటిపల్లి కృష్ణమాచార్యులు, చెల్లూరి కుమార స్వామి, యండమూరి రమణ, కడియపు శ్రీను, కోరుకొండ వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యాపురంలో "లెనిన్" కు ఘన నివాళులు



రాజమహేంద్రవరం :ఏజెన్సీ టైగర్ కీర్తిశేషులు ముత్యాల ముత్యాల రాయుడు మిత్రమండలి , మేడా మహామిత్ర మండలి, మరియు ముత్యాల రాయుడు మిత్రమండలి వాట్సాప్ గ్రూప్ల సంయుక్త ఆధ్వర్యంలో సోషలిస్ట్ నేత లెనిన్ 101 వ జయంతిని పురస్కరించుకొని రాజమహేంద్రవరం ఆర్యాపురంలో మంగళవారం సాయంత్రం ఆయన సంస్మరణ సభను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏజెన్సీ టైగర్ కీర్తిశేషులు ముత్యాలు ముత్యాల రాయుడు మిత్రమండలి మరియు మేడా మహా మిత్రమండలిల వ్యవస్థాపక అధ్యక్షులు అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ స్టేట్ ప్రోగ్రెసివ్ అడ్వకేట్స్ ఫోరం కన్వీనర్ సుంకర వెంకట భాస్కర రంగారావు అధ్యక్షత వహించగా రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపకులు మేడా శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఏపీఎస్ఆర్టీసీ వర్కర్స్ యూనియన్ కోశాధికారి ముమ్మిడి రాముడు, ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ తూర్పుగోదావరి జిల్లా శాఖ అధ్యక్షులు సంగిరెడ్డి వెంకటరమణ అలియాస్ రెడ్డి రమణ, తెలుగుదేశం పార్టీ రాజమహేంద్రవరం నగర ఎస్సీ సెల్ నిర్వహణ కార్యదర్శి చెన్నా వెంకటరమలు ,విశిష్ట అతిథులుగా ఏపీ సెట్ హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టాక్సీ యజమానులు మరియు డ్రైవర్ల సంఘం అధ్యక్షులు ముచ్చక్కర్ల సత్యనారాయణ జ్యోతి ప్రజ్వల తో ఈ కార్యక్రమం ప్రారంభమైంది. టాక్సీ వర్కర్స్ యూనియన్ వర్కర్ నాయకులు చిన్ని మిల్లి నారాయణరావు ,ముత్తిన శ్రీనివాసులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. రాజమహేంద్రవరం నగరానికి చెందిన ప్రముఖ తాపీ మేస్త్రి వింజమూరి ఏడుకొండలు తొలుత స్వాగతం పలికి చివరిగా వందన సమర్పణ చేశారు.లెనిన్ చూపిన బాటలో కార్మిక వర్గం ప్రయాణించాలని ఈ సందర్భంగా వక్తలు ఆకాంక్షించారు.

# నూతన పోలీస్ పెరేడ్ గ్రౌండ్ ను ప్రారంభించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డి.జి.పి సిహెచ్. ద్వారక తిరుమల





రాజమహేంద్రవరం :ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవ డి.జి.పి శ్రీ సిహెచ్. ద్వారకాతిరుమలరావు కు ఘన స్వాగతం పలికి, పుష్పగుచ్ఛం అందజేసిన ఏలూరు రేంజ్ ఐ.జి శ్రీ జీ.వి.జి అశోక్ కుమార్ ఐ.పి.ఎస్. తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ శ్రీ డి. నరసింహ కిషోర్ ఐ.పీ.ఎస్., గారు మరియు ఇతర పోలీసు అధికారులు. రాజమహేంద్రవరం లాలాచెరువు సమీపంలో గల పోలీస్ క్వార్టర్స్ శ్రీరాంపురం రోడ్డులో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఐ.ఓ.సీ.ఎల్ వారు నిర్మించిన పెట్రోల్ బంక్ ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవ డి.జి.పి శ్రీ సిహెచ్. ద్వారక తిరుమల ఐ.పీ.ఎస్. ప్రారంభించడం జరిగింది.అనంతరం జిల్లా పోలీస్ కార్యాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన పోలీస్ పెరేడ్ గ్రౌండ్ ను డీజీపీ ప్రారంభించి, తదుపరి గ్రౌండ్ ను పరిశీలించినారు.ఈ కార్యక్రమంలో డీజీపీతో పాటుగా ఏలూరు రేంజ్ ఐ.జి శ్రీ జీ.వి.జి అశోక్ కుమార్ , జిల్లా ఎస్పీ శ్రీ డి. నరసింహ కిషోర్, అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) శ్రీ ఎన్ బి ఎం మురళీకృష్ణ, అడిషనల్ ఎస్పి (లా అండ్ ఆర్డర్) శ్రీ అల్లూరి వెంకట సుబ్బరాజు , అడిషనల్ ఎస్పీ( క్రైమ్స్) శ్రీ ఎల్. అర్జున్, అడిషనల్ ఎస్పీ (ఏ ఆర్) శ్రీ ఎల్. చెంచి రెడ్డి , డి.ఎస్.పి (ఎస్ బి) శ్రీ బి. రామకృష్ణ , ఇన్స్పెక్టర్( ఎస్ బి) శ్రీ ఏ. శ్రీనివాస రావు, ఇతర పోలీసు అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.





# ఆంధ్రప్రదేశ్ ఎంపీలకు ప్రతి నెలా రూ.లక్ష.. ప్రభుత్వం ఉత్తర్వులు, ఎందుకంటే!

అమరావతి : ఏపీ ప్రభుత్వం ఎంపీలకు అలవెన్సు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రతి నెలా రూ.లక్ష కేటాయిస్తూ జీవోను విడుదల చేశారు. ఎంపీల సెక్యూరిటీ కార్ అలవెన్స్ కింద ఈ రూ.లక్ష కేటాయించారు. అలాగే డిప్యూటీ స్పీకర్, ఆర్థిక మంత్రి, ఏపీ ప్రభుత్వ చీఫ్ విప్‌కు కూడా అలవెన్సులు కేటాయిస్తూ ప్రభుత్వం మరో జీవోను జారీ చేసింది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రానికి చెందిన లోక్‌సభ, రాజ్యసభ సభ్యుల కార్లకు సంబంధించిన (సెక్యూరిటీ కార్ అలవెన్స్) అలవెన్సుల కింద నెలకు రూ. లక్ష చొప్పున మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కేంద్ర మంత్రులకు మినహా మిగతా ఎంపీలకు ఈ అలవెన్స్ వర్తించనుంది. అంటే ప్రతి నెలా ఎంపీలకు రూ.లక్ష చొప్పున కేటాయిస్తారు. ఈ అలవెన్సుల్ని గతం నుంచే ఇస్తున్నారు.. అయితే దానిని కొనసాగిస్తూ ప్రభుత్వం తాజాగా జీవోను జారీ చేసింది.అంతేకాదు ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులకు గృహోపకరణాల కొనుగోలుకు ఒకసారి గ్రాంటుగా రూ.1.50లక్షల చొప్పున కేటాయించారు. మొత్తం కలిసి రూ.4.50 లక్షలు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ఎంపీలు, డిప్యూటీ స్పీకర్, ఆర్థిక మంత్రి, చీఫ్ విప్‌ల అలవెన్సులకు సంబంధించి ప్రభుత్వం జీవోలను వేర్వేరుగా జారీ చేసింది.

**తెలుగు రాష్ట్రాలకు ఉద్యోగుల విరాళం**

మరోవైపు రెండు తెలుగు రాష్ట్రాల్లోని వరద బాధితుల సహాయార్థం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఆదాయపన్ను ఉద్యోగ సంఘాలు రూ.25 లక్షల విరాళాన్ని అందజేశాయి. ఈ మేరకు ఐటీ జీవోఏ, ఐటీఈఎఫ్, ఐఆర్ఎస్ అసోసియేషన్‌ల తరఫున రూ.12.50 లక్షలు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికి.. మరో రూ.12.50 లక్షలు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డికి అందజేసినట్లు ఉద్యోగ సంఘాల నేతలు తెలిపారు. సామాజిక బాధ్యత, సేవాదృక్పథం కింద తాము సాయం అందించామని పేర్కొన్నారు. ఉద్యోగ సంఘాల నేతల్ని ముఖ్యమంత్రులు అభినందించారు.ఏపీ ప్రభుత్వం త్వరలో వాట్సాప్ ద్వారా జనన, మరణ ధ్రువీకరణ పత్రాలను జారీ చేయాలని భావిస్తోంది. ఈ క్రమంలో గుంటూరు జిల్లా తెనాలిలో ఈ నెలలో ప్రయోగాత్మకంగా పత్రాల జారీ కార్యక్రమాన్ని చేపట్టి ఈ ప్రక్రియను పరిశీలించనుంది. వాట్సాప్ గవర్నెన్స్ అమలుపై సచివాలయంలో సీఎస్ విజయానంద్ సమీక్ష నిర్వహించారు. పౌరులకు ప్రభుత్వ సేవలను మరింత సులభతరం చేసే ఉద్దేశంతో వాట్సాప్ గవర్నెన్స్ తీసుకొస్తున్నామన్నారు. తెనాలిలో చేసే ప్రయోగం ద్వారా క్షేత్రస్థాయిలో ఎదురయ్యే ఇబ్బందులు, సాంకేతిక సమస్యలను పరిశీలించిన తర్వాత తగిన విధంగా వ్యవస్థను పటిష్ఠంగా అమలు చేస్తామంటున్నారు. అంతేకాదు ఏపీ ప్రభుత్వం మరో కీలకమైన నిర్ణయం కూడా తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా గ్రామ, వార్డు సచివాలయాల్లో కులగణన డేటా ప్రదర్శన గడువును మరోసారి పొడిగించింది. ఈ నెల 20వ తేదీ వరకు తుది డేటాను ప్రదర్శించాలని గతంలో ఆదేశించగా.. తాజాగా దాన్ని 23వ తేదీకి పొడిగించింది.. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

# ఏపీలో విచిత్రంగా జనవరిలోనే తాటి ముంజలు అమ్మేస్తున్నారు.. కారణం ఏంటంటే!



విశాఖపట్నం: ఏపీలో కాస్త విచిత్రమైన సన్నివేశం కనిపించింది. విశాఖపట్నంలో జనవరి నెలలోనే తాటి ముంజల్ని రోడ్ల పక్కన అమ్మేస్తున్నారు.. వాస్తవానికి వేసవి కాలంలో ఎక్కువగా తాటి ముంజలు అమ్మకాలు జరుగుతాయి. కానీ ఈసారి జనవరిలోనే రోడ్ల పక్కన తాటి ముంజల్ని అమ్మేస్తున్నారు. ధరలు ఎక్కువ ఉన్నా సరే.. జనాలు కూడా తాటి ముంజల్ని కొనుగోలు చేస్తున్నారు. ఇటీవల విజయవాడలో కూడా తాటి ముంజల్ని విక్రయించిన సంగతి తెలిసిందే.ఆంధ్రప్రదేశ్‌లో విచిత్రంగా వేసవి కాలంలో కనిపించే తాటి ముంజలు జనవరిలోనే వచ్చేశాయి. సాధారణంగా ఏప్రిల్ నెల నుంచి ఈ తాటి ముంజలు ఎక్కువగా కనిపిస్తుంటాయి.. కానీ ఈసారి మాత్రం రెండు నెలలు ముందుగానే అందబాటులోకి రావడం విచిత్రంగా ఉంది. కొందరు తాటి కాయల్ని తీసుకొచ్చి రోడ్డు పక్కన ముంజలు బయటకు తీసి అమ్మేస్తున్నారు. డిసెంబర్ నెలలో విజయవాడలో ఈ విచిత్రం కనిపించగా.. తాజాగా విశాఖపట్నంలో కూడా తాటి ముంజల్ని అమ్మేస్తున్నారు.. జనాలు కూడా ఎగబడి మరీ తాటి ముంజల్ని కొనుగోలు చేస్తున్నారు. ఇదేం విచిత్రమంటూ కొందరు చర్చించుకుంటున్నారు.విశాఖపట్నంలో వేసవికి ముందే తాటి ముంజలు అమ్మేస్తున్నారు. వాస్తవానికి ప్రతి ఏటా రథసప్తమి తర్వాత వేసవి కాలంలో మంచి ఎండల సమయంలో మాత్రమే తాటి ముంజలు అందబాటులో ఉంటాయి. విచిత్రంగా ఈసారి ఈసారి సంక్రాంతి నుంచే తాటి ముంజలు వచ్చేశాయి. తగరపువలస సమీపంలోని తాళ్లవలసలో తాటితోపుల నుంచి కాయల్ని తీసుకొస్తున్నారు.. అక్కడ బీచ్ రోడ్డులో సాగర్‌నగర్ దగ్గర ముంజల్ని విక్రయిస్తున్నారు. గత ఏడాది డజను తాటి ముంజలు రూ.50కు విక్రయిస్తే.. ఈ అన్‌సీజన్ తాటి ముంజల్ని డజను రూ.150కి అమ్మేస్తున్నారు. స్థానికులు వీటిని కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపిస్తున్నారు.గత నెలలో విజయవాడలో కూడా ఈ విచిత్రం కనిపించింది. నగరంలో రోడ్డు పక్కన తాటి ముంజలతో పాటుగా మామిడి పండ్లు విక్రయించారు. బందరు రోడ్డులో కొందరు తాటి ముంజల్ని, మామిడి పండ్లను విక్రయిస్తూ కనిపించారు. నెల్లూరు జిల్లా ఉలవపాడు ప్రాంతం నుంచి మామడి కాయల్ని తీసుకొచ్చి ఇక్కడ విక్రయించారు. తాటికాయల్ని విజయవాడకు సమీపంలోని గ్రామాల నుంచి తెచ్చారు. ప్రతి ఏటా వేసవి కాలంలో కనిపించే మామడి, తాటి ముంజలు రెండు, మూడు నెలలు ముందుగానే రావడం ఆసక్తికరంగా మారింది.డిసెంబర్, జనవరి నెలల్లోనే తాటి ముంజలు, మామిడి పండ్లు ఎలా వచ్చాయని అందరూ చర్చించుకుంటున్నారు. అయితే ఇలా సీజన్ ముందే వచ్చేవాటిని పైరుకాపు ఉత్పత్తులని చెబుతారట.. వందల చెట్లలో ఒకటి, రెండు ఇలా ముందే కాయలు కాస్తాయని రైతులు అంటున్నారు. అందుకే సీజన్ కంటే ముందే ఇలా పంట దిగుబడి వచ్చిందని చెబుతున్నారు. మరోవైపు మామిడి పండ్లు వేసవి కాలంలో మాత్రమే కాదు.. మిగిలిన రోజుల్లో కూడా అందుబాటులో ఉంటాయి. కొన్ని మామిడి రకాలు అన్ సీజన్‌లో కూడా కాపు కాస్తాయి.. మరీ ముఖ్యంగా పచ్చడి కాయలు అందుబాటులో ఉంటాయని చెబుతుంటారు. మొత్తం మీద ఈ అన్‌సీజన్ తాటి ముంజలు, మామిడి పండ్ల అంశం ఏపీలో కాస్త విచిత్రంగానే ఉందని చెప్పాలి.

# ప్రభుత్వ ఉద్యోగులకు ఊరట: ఇకపై వందే భారత్‌లో..

అమరావతి :ప్రభుత్వ ఉద్యోగులకు కేంద్రం గుడ్ న్యూస్ ఇచ్చింది. లీవ్ ట్రావెల్ కన్సెషన్ కింద దేశవ్యాప్తంగా అన్ని వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లల్లో ప్రయాణించే వెసలుబాటు కల్పించింది. దీనితో పాటు తేజస్, హమ్‌సఫర్‌లల్లో కూడా ఎల్టీసీని వర్తింపజేసింది.ఈ మేరకు డిపార్ట్‌మెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ ట్రైనింగ్ ఉత్తర్వులు జారీ చేసింది. వివిధ శాఖలు, విభాగాల నుండి వచ్చిన విజ్ఞప్తులను దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకుంది. వందే భారత్, తేజస్, హమ్‌సఫర్‌లల్లో ఎల్టీసీని ఉపయోగించుకుని దేశంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ప్రయాణించవచ్చు .ఇప్పటివరకు వందే భారత్, తేజస్, హమ్‌సఫర్ మినహా మిగిలిన అన్ని రకాల ఎక్స్‌ప్రెస్ రైళ్లల్లో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఎల్టీసీ సౌకర్యం అందుబాటులో ఉంటోన్న విషయం తెలిసిందే. రాజధాని, శతాబ్ది, దురంతో కేటగిరీలో ఉన్న 144 హై-ఎండ్ రైళ్లలో ఏసీ టయర్‌లల్లోనూ ప్రయాణ సౌకర్యాన్ని కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు పొందుతున్నారు.వందే భారత్, తేజస్, హమ్‌సఫర్ కూడా దీన్ని వర్తింపజేయాలంటూ ప్రభుత్వ ఉద్యోగులు.. డీఓపీటీకి విజ్ఞప్తులు పంపించారు. దీనిపై ఆ విభాగం సానుకూలంగా స్పందించింది. ఫలితంగా 241 అదనపు రైళ్లల్లో ఎల్టీసీ సేవలు అందుబాటులోకి వచ్చినట్టయింది. 136 వందే భారత్, 97 హమ్‌సఫర్, ఎనిమిది తేజస్ ఎక్స్‌ప్రెస్ రైళ్లలో ప్రయాణించే వెసలుబాటు కలిగింది.లెవెల్ 11 గ్రేడ్ ఉద్యోగులు వందే భారత్, తేజస్, శతాబ్ది ఎక్స్‌ప్రెస్ రైళ్లలో షార్ట్, మీడియం డిస్టెన్స్ వరకు చైర్ కార్ ప్రయాణాన్ని పొందవచ్చు.

# భువనేశ్వరి, బ్రాహ్మణి సంపాదిస్తుంటే.. నేను, లోకేష్ రాజకీయాలు చేస్తున్నాం..



అమరావతి :ఎవరు ఏ రంగంలో రాణించాలన్నా ఆర్థికంగా ఇబ్బందులు ఉండకూడదు. రాజకీయాల్లో ఉండి డబ్బులు సంపాదిస్తే ఎప్పటికీ గౌరవం రాదు. కుటుంబం రాజకీయాలపై ఆధారపడకూడదని ఒకటి రెండుసార్లు విఫలం అయినా హెరిటేజ్ స్థాపించి గౌరవంగా ఉన్నాం. నేను రాజకీయం చేస్తే నా సతీమణి వ్యాపారం చూస్తుంది. లోకేష్ కూడా రాజకీయాలు చేస్తుంటే బ్రాహ్మణి వ్యాపారాలు చూస్తున్నారంటూ జ్యూరిచ్ లో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు సీఎం. నిత్యస్ఫూర్తినిచ్చే తెలుగు జాతిలో పుట్టడం నా అదృష్టంగా భావిస్తున్నా. మళ్లీ జన్మంటూ ఉంటే తెలుగుబిడ్డగానే పుడతా. నేనెక్కడున్నా నా మనసు తెలుగు జాతి కోసమే తపనపడుతుంది' అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సులో పాల్గొనేందుకు దావోస్ వెళ్లిన సీఎం చంద్రబాబు నాయుడు జ్యూరిచ్‌లో తెలుగు కమ్యూనిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మీట్ అండ్ గ్రీట్‌లో పాల్గొన్నారు. అనంతరం వారిని ఉద్దేశించి ప్రసంగించారు.

**మనవాళ్లకే అవకాశాలెక్కువ**

'రాజకీయాల్లోకి వచ్చేందుకు యువతను ఎక్కువగా ప్రోత్సహించా. ఏ దేశమైనా యువత వల్లే అభివృద్ధి చెందుతుంది. యూరప్ లోని 12 దేశాల నుంచి ఈ సమావేశానికి మీరంతా వచ్చారు. గతంలో నేను ఇక్కడి ఎయిర్ పోర్టుకు వస్తే ఎవరూ ఉండేవారు కాదు. ఒకప్పుడు యూరప్‌లో తెలుగువారు ఉండేవారు కాదు. మన వాళ్లు చాలా తెలివైన వాళ్లుః% ఎక్కడ అవకాశాలు అంటే అక్కడికి వెళ్తారు. ఊహించని అవకాశాలు భారతీయులకు వస్తాయిః% అందులో తెలుగువారు అగ్రస్థానంలో ఉంటారు. యూరప్ మొత్తం వయసు సమస్యతో ఇబ్బంది పడుతోంది. ప్రపంచంలో మన వాళ్లకు ఎక్కువ అవకాశాలు వస్తున్నాయి. ప్రపంచంలో ఎన్నిదేశాలు ఉన్నాయో అన్ని చోట్ల భారతీయులు, తెలుగువారి ఆనవాళ్లు తప్పకుండా ఉంటున్నాయి.' అని సీఎం చంద్రబాబు అన్నారు.

**నా కోసం మీరు చేసిన పోరాటం మర్చిపోలేను**

'ఇన్ని దేశాల్లో తెలుగువారు ఉంటారని నా జీవితంలో ఊహించలేదు. అవకాశాలు అందిపు చ్చుకుని విదేశాలకు వచ్చారు. నన్ను జైలుకు పంపిన సమమంలో మీరు పోరాడిన తీరు నేను చూశానుః% ఇన్ని దేశాల్లో తెలుగువారు ఉన్నారా అనిపించింది. 53 రోజుల పాటు నా కోసం మీరు ఉద్యమం చేశారు. రాజకీయాల్లో ఉండటానికి అర్హత లేని వ్యక్తి అధికారంలో ఉంటే ఏమైందో గత ఐదేళ్లు చూశాం. రాష్ట్రాన్ని గట్టెక్కించడానికి టీడీపీ, జనసేన, బీజేపీ కలిసి పోటీ చేశాయి. ఎన్నికల సమయంలో ప్రపంచంలో ఎక్కడున్నా వచ్చి ఓట్లు వేసి మమ్మల్ని గెలిపించారు. ఇది నా జీవితంలో మర్చిపోలేను. పౌరులను తయారు చేయడంలో గతంలో చాలా మంది నాయకులు బాధ్యత తీసుకున్నారు. సింగపూర్ ఒక మత్స్య గ్రామంః% అలాంటి దేశాన్ని పబ్లిక్ పాలసీలతో అడ్వాన్స్ దేశంగా పాలకులు మార్చారు. ఏపీ అంటే వ్యవసాయం అని మాత్రమే అనుకున్నారు. 1991లో ఆర్థిక సంస్కరణలు వచ్చాయి. 1993లో ఇంటర్నెట్ రెవల్యూషన్ వచ్చింది. 1995లో నేను ముఖ్యమంత్రి అయ్యాను. ఆ సమయంలో ఎవరూ చేయని సాహసం చేశాను. రెండవ తరంలో సంస్కరణలు ప్రారంభించి ఐటీకి ప్రాధాన్యం ఇచ్చా. ఎవరికీ తెలియని సమయంలో ఐటీ గురించి మాట్లాడాను. పిల్లల్ని చదవిస్తే కోట్లు సంపాదిస్తారని చెప్పాను. హైదరాబాద్‌ను అభివృద్ధి చేయడం వల్ల తెలంగాణ ప్రజల తలసరి ఆదాయం దేశంలో అందరికంటే ఎక్కువ ఉంది. దీనికి కారణం నాడు నేను వేసిన పునాది.

**ఉద్యోగాలిచ్చే స్థాయికి తెలుగుజాతి ఎదగాలి**

'మనవాళ్లు ఉద్యోగాలు చేయడం కాదు.. ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలని ఎప్పుడూ చెప్పేవాణ్ని. రెండవ తరంలో ఎంట్రప్రెన్యూర్‌కు ఆనాడు పునాది వేశానని గర్వంగా చెప్తున్నా. ఆడపిల్లలను చదివించాలని, వివక్ష చూపించొద్దని చెప్పా. కాలేజీ సీట్లలో, ఉద్యోగాల్లో 33 శాతం ఆడబిడ్డలకు రిజర్వేషన్లు పెట్టాను. ఏ ఐటీ కంపెనీకి వెళ్లినా ఇప్పుడు అమ్మాయిలు ఎక్కువగా కనబడుతున్నారు. ఇప్పుడు అన్ని దేశాల్లో జనాభా సమస్య వచ్చింది. జపాన్ లాంటి దేశం ఇండియా నుంచి మ్యాన్ పవర్ కావాలని మొదటిసారి అడుగుతోంది. సరైన సమయంలో నిర్ణయం తీసుకోకపోతే సంపద సృష్టించినా, టెక్నాలజీ ఉన్నా ఎవరు అనుభవిస్తారు.? 2047 నాటికి భారత్ ఆర్థికంగా ప్రపంచంలో మొదటి, రెండవ స్థానాల్లో ఉంటాం. 2 కోట్ల మంది తెలుగువాళ్లు ప్రపంచ దేశాలకు వెళ్తే దున్నేస్తారు. మీరు ఇక్కడే ఉండండిః% మరింత విస్తరించండి. అభివృద్ధి చేయాలంటే దగ్గరే ఉండాల్సిన పనిలేదుః% ఫోన్ ద్వారా కూడా అవుతుంది. తెలుగువారు ప్రపంచమంతా ఉండాలిః%. కర్మభూమిని పట్టించుకోవాలి జన్మభూమికి అవకాశాలు కల్పించాలి. ఈ రెండింటినీ సమాంతరంగా తీసుకెళ్లాలి.' అని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు.

**వర్క్‌ఫ్రం హోమ్ హబ్‌గా ఏపీ**

సంపద సృష్టించడం కష్టం కాదు. 2047 నాటికి నెంబర్ గా తెలుగుజాతి ఉండాలనేదే నా సంకల్పం. వ్యవసాయం, కూలీ కుటుంబాల నుంచి వచ్చాం. ప్రపంచలో ఎక్కడికెళ్లినా రాణిస్తున్నాం. ఉక్రెయిన్‌లో యుద్ధం ప్రకటిస్తే ఏం చేయాలో ఆలోచించి మన వాళ్లను కాపాడుకోగలిగాం. మనం వచ్చిన మార్గాన్ని ఎప్పుడూ మర్చిపోకూడదు. ఇంజనీరింగ్, మెడికల్ కాలేజీల కోసం నాడు ఫైళ్లు పట్టుకుని తిరిగాను కారణం మన వాళ్ల భవిష్యత్తు కోసం.

**సుస్థిర ప్రభుత్వంతో అభివృద్ధి**

'నాడు బిల్ గేట్స్‌ను నేను కలవాలంటే కుదరదని చెప్పారు. ఐదు నిమిషాలు సమయం కావాలని వెళ్లాను. కానీ నేను చెప్పింది వింటూ నలభై నిమిషాల సమయం ఇచ్చారు. నేను ఏమి చేయాలని బిల్‌గేట్స్ అడిగారుః% మైక్రోసాఫ్ట్ హైదరాబాద్‌లో పెట్టాలని కోరాను. మైక్రోసాఫ్ట్ హైదరాబాద్‌కు రావడంతో మన తెలుగు బిడ్డ సత్యనాదెళ్ల సీఈఓ అయ్యారు. ప్రతి ఎన్నికల్లో గెలిస్తే రాష్ట్రాన్ని ఎక్కడికో తీసుకెళ్లొచ్చు. కేంద్రంలో మోదీ 3వ సారి పీఎం అయ్యారు. గుజరాత్‌లో బీజేపీ 5వ సారి గెలిచింది. 2004లో కూడా మనం గెలిచి ఉంటే తెలుగు జాతి ఊహకు కూడా అందనంత స్థాయిలో ఉండేది. కానీ అదృష్టం ఏంటంటే నా తర్వాత వచ్చిన పాలకులు హైటెక్ సిటీ కూల్చలేదు. కానీ ఏపీలో మొన్న వచ్చిన పాలకులతో అమరావతి, పోలవరం అన్నీ పోయాయి. మీ శక్తి పెరిగితే మన తెలుగు సంస్కృతి నిలబడుతుంది. మీరు, మీ పిల్లలు తెలుగులోనూ మాట్లాడాలి. అవకాశాలను వెతికిపట్టి ఏపీని వర్క్ ఫ్రం హోమ్ హబ్ గా చేయాలన్నది నా కోరిక. మహిళలు ఇంటి పనులు చూసుకుంటూనే ఐదారు గంటలు పని చేస్తే డబ్బులు సంపాదించవచ్చు. ఏఐని అందరూ అడాప్ట్ చేసుకోవాలి. విద్యుత్ రంగంలో ఊహించని పరిణామాలు రాబోతున్నాయి. గ్రీన్ హైడ్రోజన్ హబ్‌గా ఏపీ తయారవుతుంది. మీరు ఏపీ అభివృద్ధిలో భాగం కావాలి. నేను ఒక్క ఏపీ అభివృద్ధి గురించి మాత్రమే మాట్లాడటం లేదుః% తెలుగుజాతి అభ్యున్నతి గురించి మాట్లాడుతున్నా. దేశానికి ఏదో చేయాలన్న సంకల్పంతో మోదీ పని చేస్తున్నారు. వికసిత్ భారత్ 2047తో కేంద్రం ముందుకెళ్తే స్వర్ణాంధ్ర విజన్ 2047తో మనం ముందుకెళ్తున్నాం. మీకున్న నాలెడ్జ్‌తో నాకు సలహాలు ఇస్తే స్వీకరిస్తా. మీరు చూపించే ప్రేమ నా జీవితంలో మర్చిపోలేను. మీ ఆదరణకు నేను ఎంత చేసిన తక్కువే.' అని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు.

# జగన్ కేసులో రఘురామకు షాక్ ? అందుకు ఒప్పుకోని సుప్రీంకోర్టు..!



అమరావతి : ఏపీలో గత వైసీపీ ప్రభుత్వంలో సీఎంగా ఉన్న వైఎస్ జగన్ తో విభేదించి ఆయనకు టార్గెట్ అయి, ఆ తర్వాత ఆయన్ను టార్గెట్ చేసిన రఘురామకృష్ణంరాజు ఇదే క్రమంలో సుప్రీంకోర్టులో దాఖలు చేసిన ఓ పిటిషన్ విచారణకు వచ్చింది. ఈ సందర్భంగా రఘురామరాజు చేసిన ఓ విజ్ఞప్తిని సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. దీంతో రఘురామ తదుపరి అడుగులు ఏంటన్న దానిపై ఉత్కంఠ నెలకొంది. జగన్ ఆస్తుల కేసులో జరుగుతున్న సుదీర్ఘ విచారణపై అభ్యంతరం చెప్తూ రఘురామ ఈ పిటిషన్ దాఖలు చేశారరు.జగన్ పై సీబీఐ అక్రమాస్తుల కేసు నమోదు చేసి దశాబ్దం దాటిపోయింది. అయినా ఇప్పటికీ ఈ కేసులో పూర్తిస్దాయిలో ఛార్జిషీట్లు దాఖలు అయి విచారణ పూర్తి కాలేదు. ఈ లోపే పదుల సంఖ్యలో వచ్చి పడుతున్న డిశ్చార్జ్ పిటిషన్లను తేల్చలేక హైదరాబాద్ సీబీఐ కోర్టుతో పాటు తెలంగాణ హైకోర్టు కూడా చేతులెత్తేస్తున్న పరిస్దితి. అలాగే డిశ్చార్జ్ పిటిషన్లపై తీర్పులు ఇచ్చేందుకు సిద్ధమైన క్రమంలో ఐదుగురు సీబీఐ కోర్టు న్యాయమూర్తులు బదిలీ అయి వెళ్లిపోయారంటూ తాజాగా రఘురామ లాయర్లు సుప్రీంకోర్టు దృష్టికి తెచ్చారు.సుప్రీం ఆదేశాల మేరకు హైకోర్టు పర్యవేక్షణలో ఈ కేసు విచారణ జరుగుతున్నా ఫలితం లేదని తెలిపారు. ఇదంతా చూస్తుంటే జగన్ తో సీబీఐ కుమ్మక్కు అయినట్లు కనిపిస్తోందని, కాబట్టి జగన్ అక్రమాస్తుల కేసును తెలంగాణ నుంచి మరో రాష్ట్రానికి బదిలీ చేయాలని సుప్రీంకోర్టును రఘురామ లాయర్లు కోరారు. అయితే దీనికి సుప్రీంకోర్టులో ఈ పిటిషన్ పై విచారణ జరుపుతున్న జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ సతీష్ చంద్రశర్మ ధర్మాసనం అంగీకరించలేదు. ప్రస్తుతం తెలంగాణ హైకోర్టు పర్యవేక్షణలో సాగుతున్న ఈ కేసుల విచారణ అక్కడే జరగనివ్వాలని సూచించారు.దీంతో రఘురామ లాయర్లు వెనక్కి తగ్గారు.జగన్ అక్రమాస్తుల కేసును ఎవరో ఒకరు విచారించి తీర్పు ఇవ్వాలని తాము కోరుకుంటున్నట్లు సుప్రీంకోర్టుకు తెలిపారు. అయితే దీనిపై తమ క్లయింట్ రఘురామ తదుపరి స్పందన చెప్పేందుకు వారం రోజుల గడువు కోరారు. దీంతో పాటు సీబీఐ కూడా గతంలో తమ తరపున వాదనలు వినిపించిన అదనపు సొలిసిటర్ జనరల్ థాక్రే ముంబైలో ఉన్నారని, వచ్చే వారం వస్తారని చెప్పడంతో సుప్రీంకోర్టు విచారణను వచ్చే సోమవారానికి వాయిదా వేసింది.

# A giant leap in space



ISRO'S space docking underscores the nation's technical prowess and sets the stage for future space explorationsIndia's space programme, spearheaded by the Indian Space Research Organisation (ISRO), has achieved yet another landmark with its first successful space docking experiment. This milestone represents a pivotal moment in the nation's space exploration journey, further cementing ISRO's reputation as a key player in global space technology. Space docking is the process of two spacecraft connecting in orbit, enabling the transfer of crew, equipment, or fuel. It is a critical technology for advanced space missions, including the construction of space stations, in-orbit servicing and interplanetary travel. The ability to dock spacecraft is a benchmark for spacefaring nations, signifying their capability to perform complex operations in space. ISRO's docking experiment involved two small, indigenously developed spacecraft launched into orbit. The mission demonstrated autonomous manoeuvering, where the spacecraft approached each other, aligned precisely, and successfully docked while orbiting Earth at high speeds. The operation required intricate planning and the development of cutting-edge technologies such as precision navigation, control systems, and robotic mechanisms.This docking experiment lays the groundwork for India's ambition to develop its own modular space station, a project slated for the next decade. Space docking technology is critical for future missions to the Moon and Mars. It facilitates the assembly of larger spacecraft in orbit and supports refueling and crew transfer, essential for long-duration missions. Mastery of docking technology positions India as a potential partner for international projects, such as the Lunar Gateway or other collaborative space station endeavours. The success underscores ISRO's ability to innovate and develop sophisticated technologies domestically, reducing reliance on external support. Executing a docking manoeuver is no small feat. ISRO had to address multiple challenges, including developing highly accurate navigation and control systems capable of autonomous decision-making. Ensuring synchronisation of two spacecraft traveling at speeds exceeding 28,000 km/h. ISRO's successful space docking marks a critical step forward in India's space aspirations. It aligns with the organisation's vision to expand its presence in low Earth orbit and beyond. The achievement also inspires confidence in India's space capabilities as the nation eyes ambitious goals such as the Gaganyaan human spaceflight mission, lunar exploration, and interplanetary ventures. The international space community has lauded ISRO's accomplishment, recognising it as a significant technical breakthrough. It reaffirms India's position as a rising space power, capable of undertaking challenging and high-stakes missions. As the nation continues to push the boundaries of what's possible, this milestone serves as a foundation for even greater achievements in the years to come. With every new stride, India moves closer to its dream of being a leader in the final frontier.

# How skill-based degrees are redefining India's future

By aligning with industry needs and empowering individuals with practical expertise, the nation is paving the way for a more inclusive and dynamic workforceIndia's education system is undergoing a quiet revolution. As the global job market evolves, the emphasis on traditional degrees gives way to skill-focused education tailored to the demands of a dynamic economy. A prime example is the introduction of degree courses in salons, spas, beauty parlours, and other vocational domains. These courses signify a paradigm shift in how we perceive education, employment, and entrepreneurship in 'Viksit Bharat.' This development addresses critical challenges. It aligns with the growing aspirations of India's youth, caters to burgeoning private sector industries, and equips individuals with skills for self-employment, entrepreneurship and opportunities abroad.

Growing Demand for Vocational Expertise

The global wellness industry, valued at over $4 trillion, continues to expand, with India emerging as a key player.The beauty and wellness sector alone is projected to grow at a compound annual growth rate (CAGR) of 18 per cent over the next five years. The personal grooming industry demands nearly 1.3 million professionals annually, significantly surpassing the 3-4 lakh jobs the software industry adds yearly. This boom has created immense demand for skilled professionals, from hairstylists and spa therapists to salon managers and beauty wellness consultants. Recognising this, regulatory bodies like the UGC and AICTE have integrated skills courses into the education system. Indian universities now collaborate with training institutes to offer structured programmes like the Bachelor of Science (BSc) in Beauty and Wellness. These programmes cover skincare, makeup artistry and salon management. Other universities offer diplomas and degree programmes in wellness and hospitality sectors, designed with industry leaders. Globally, institutions such as the London College of Beauty Therapy (UK) and the Australian Academy of Beauty Dermal and Laser offer world-class programmes. These



courses adhere to international standards, providing globally recognised certifications that enhance employability abroad.

Parity Between B Voc and BSc Degrees

An essential aspect of this transformation is recognising the equivalence of Bachelor of Vocation (B Voc) and Bachelor of Science (BSc) degrees. While BSc focuses on academic learning, B Voc emphasises hands-on, industry-relevant training. Recent policy reforms place these degrees on par, ensuring vocational education is no longer seen as secondary but as an equally credible academic pathway. This parity allows B Voc graduates to access the same opportunities as BSc graduates in employment, higher education, or competitive exams. It underscores the value of skills and practical expertise in driving economic growth.

Recognition of Prior Learning (RPL) and National Credit Framework

Recognition of Prior Learning (RPL) further strengthens this integration. RPL allows individuals to earn formal recognition for previous informal training or work experiences.

When aligned with the National Credit Framework, credits earned in schools, vocational training institutions, or universities become seamlessly transferable across sectors. This fosters flexibility in education, empowering individuals to personalise their learning journeys and reduce redundancy. By integrating RPL with skill-based programmes, India's education system becomes more inclusive and adaptable.

Employment and Entrepreneurship Opportunities

Skill-based degree programs unlock diverse career pathways:

1. Private Sector Jobs: Luxury wellness brands, fitness chains, and beauty franchises seek trained professionals. Graduates can secure jobs in high-end spas, salons, and wellness centres with lucrative salaries and career growth.

2. Self-Employment and Freelancing: These courses empower entrepreneurial individuals to establish businesses. Graduates can run boutique salons or offer personalised wellness services, catering to niche markets.

3. Government Jobs: Recognising vocational degrees has expanded opportunities in government roles. Graduates are eligible for positions in wellness centres and initiatives under schemes like Skill India and PMKVY (Pradhan Mantri Kaushal Vikas Yojana).

4. Global Opportunities: Programmes often include internationally recognised certifications, enhancing employability abroad. For instance, graduates from LCBT in the UK find opportunities in European markets, while Australian academy-trained professionals thrive in Asia-Pacific regions.

Breaking Stigmas Around Vocational Careers

Vocational careers have long been viewed as secondary options. Introducing structured degree programs challenges these stereotypes. Formal education in salons, spas, and beauty parlours combines technical skills, business acumen, and industry exposure, positioning these professions as aspirational.

This shift is especially empowering for women, who form a significant portion of the workforce in these fields and now gain access to recognised qualifications that enhance professional credibility.

Challenges in ImplementationIndia's higher education system, often criticised for being theory-heavy, struggles to improve practical skill sets. Initiatives like the National Education Policy (NEP) 2020 and platforms like SWAYAM aim to modernise education, but challenges remain:

1. Quality Assurance: Maintaining high standards and industry relevance requires collaboration with established industry players.

2. Awareness: Many students and parents remain unaware of these opportunities, favouring traditional careers. Awareness campaigns are crucial.

3. Infrastructure and Faculty: Vocational education requires specialised infrastructure and trained faculty. Institutions must invest in state-of-the-art facilities and continuous professional development for educators.

4. Recognition and Accreditation: Further integration into academia and government recruitment processes will enhance vocational degrees' credibility.

Vision for the Future

Skill-based degree programmes signify societal reform, recognising youth aspirations and aligning education with market realities. By formalising careers through structured courses, India creates a skilled and confident workforce.These reforms reflect a commitment to inclusivity, providing pathways for diverse socio-economic backgrounds to pursue rewarding careers.India is on the brink of an educational revolution. Skill-based degrees in fields like salons, spas, and beauty parlours redefine education. These programmes bridge the gap between aspiration and opportunity, equipping students with skills to thrive globally. As these initiatives gain momentum, scaling them, ensuring quality, and destigmatising vocational careers are imperative. With parity between B Voc and BSc degrees and the integration of RPL into the National Credit Framework, India's education system is transforming into a flexible and robust framework. These changes will meet today's demands and shape a prosperous future for the nation.

# Sparking smile: Lessons from a children's elocution competition

From innovative tech-based ideas to timeless acts of kindness, the young participants presented thoughtful solutions that left me inspired about what truly makes us happyLast week, I had the privilege of being on the panel of judges for an elocution competition for students, with the topic 'The Perfect Solution to Make People Smile More.' It was an intriguing subject-one very close to my heart-because I am the kind of person who smiles a lot. A lot more than people sometimes care to respond to or reciprocate. On the street, in the metro, in the building gallery, during my walk-almost anyone I can get eye contact with, whether stranger or friend, gets a smile. It is the most inexpensive gift I can offer, regardless of whether it is valued or not. It's a heart-felt gesture that could be the very thing someone needs to make their day. The children who participated came up with some remarkable ideas-everything from making a smile a commodity that fetches monetary rewards or other tangible benefits to evoking emotional points that deeply resonated with the empathy in me. Given that the contest was called "Pitch Perfect," the students brought forth many innovative concepts to make people smile, many of which revolved around technology. It was fascinating to imagine how new-age devices could inspire smiles, but I couldn't help wondering-do we really need tools and gadgets to smile? Can't we simply find natural reasons for it? Can't we create genuine moments that make people's eyes crinkle at the corners authentically?As I waited for those ideas to unfold, I felt a gentle discomfort with the implicit belief that nothing happens these days without gadgets. But then came a few gems that emphasised the importance of compassion, empathy, and kindness as part of our daily lives-powerful ingredients for sparking smiles. This is what I want the younger generation to embody-an attitude that encourages them to be better people each day, spreading smiles through simple acts of kindness, rather than relying solely on innovations.I was deeply moved by what some of the children shared. When I asked one young participant what act of kindness he had done that day to make someone smile or brighten their day, his answer was simple yet profound: "I told my mother how yummy the breakfast was, and it made her very happy."My takeaway from the experience was this: the new generation is competitive, full of energy



to beat the odds and rise to the top in life. But it is also brimming with humaneness and rationality, qualities nurtured by the guidance of teachers, parents, and mentors. As they navigate the pressures of becoming super achievers, they still understand that the roots of happiness and peace lie in kindness and compassion. As is my habit, I often ask my students if they enjoy going to school and, if so, why. The answer I invariably hear is they like school not because of what they learn in class, but because of their friends. This sometimes makes me question my belief that schools and universities should be temples of learning-platforms for young minds to ignite and soar.Their answer also makes me wonder if there's more to be desired in how we mould our students. Have we focused too much on academic excellence at the cost of soul-nurturing education? Perhaps we need to spend less time teaching children skills to thrive in a competitive world and more time preparing them to be compassionate, kind-hearted individuals who bring joy to those around them.This competition, with all its innovation and spirited energy, reminded me that the most profound solutions to making people smile often lie in the simplest of acts: a word of appreciation, a compliment, a smile shared.As we look toward a future increasingly driven by technology, let's not lose sight of what makes us truly human. It's the little things that have the power to make the world a little brighter.

# Mahakumbh: Spiritual fervour meets economic revival


This edition of Mahakumbh is not only the world's largest religious congregation but also a showcase of Uttar Pradesh's evolving economic prowess and cultural magnificenceOver 3 crore devotees, both national and international, taking a holy dip on the debut day of Mahakumbh in Prayagraj, has just validated what we have been saying for the past several months. In terms of scale and grandeur, this edition of Mahakumbh would not only be the largest religious congregation on the planet. But it would also remain unmatched for a very long time. We estimate that it will eventually have around 400 million visitors (more than double the previous edition). But won't be surprised if the actual number exceeds our expectations, by a modest margin. Elaborate arrangements would be an understatement.A more apt term would be epic-scale preparations. Yes, this is what went into this grand event which we would like to be remembered forever. The UP government had sanctioned more than 540 projects to create world-class amenities at an estimated expenditure in the vicinity of Rs 7,000 crore. You go to the site and you will notice a sprawling new city ( covering 4,000 hectares) has been set up which has over 1.5 lakh tents and all basic amenities including advanced medical centres and distinct pockets for businesses.There is hardly any name ( big or small) in the consumer-facing business that you will find missing in action at the holy site serving the devotees with their offerings. On a cumulative basis,



we are expecting a generation of economic activities worth Rs 2 lakh crore or over $24 billion which is simply staggering.The security architecture created for this mega event is powered by artificial intelligence (AI), which is an added feature. Our objective has been simple. We wanted to create a site that would be the best possible amalgamation of religious fervour of the highest order and modern amenities of the best class. And from the initial response of the visitors, we seem to have succeeded to a large extent. It would be no exaggeration to say that we have spared no effort in ensuring that this grand religious event assumes an unmatchable character. This was our core focus right from day one of the planning stage as we knew that Mahakumbh this time would also be leaving a host of critical messages for the world. In symbolic terms, at a time when the geo-political turbulence is quite evident and religious intolerance is raising its head in many corners of the world, the Mahakumbh in Prayagraj is yet another occasion to prove the richness of our Sanatani heritage which is rooted in the philosophy of co-existence and welfare of the humanity.With thousands of foreign devotees ( not only NRIs but devotees from other nationalities and religions too) expected to arrive at the holy site and experience the magnificence of Bharat's religious strength, the show has to also offer them a glimpse of the world's ancient society being in a serious resurgent mode.The event has to intrinsically validate our subtle claim of global leadership in several spheres. There is one more critical message that we wish to emanate from Mahakumbh this time. And that pertains to the growing economic prowess of Uttar Pradesh. From being in the disparaging 'Bimaru' state club till the recent decade, the turnaround in the state's economic fortune would be quite evident at the site for which we have left no stone unturned. That millions of visitors should carry the impression of a modern and thriving economy is indeed an objective.We have been working quite hard in reviving the state's economy since 2017 trying to put it in the leader's club ( among states) in the country. There has been a slew of policy and regulatory interventions which have delivered positive results. We are the third largest economy (state-wise) which has an impressive share of over 8 per cent in the national GDP. The annual growth of the state's economy in the last seven-eight years has been to the tune of 11 per cent, among the highest in the country. Despite being a landlocked state, we have a share of around 5 per cent in the national exports which has facilitated our defining Marketing Development Assistance scheme.This year, we will be announcing a new export policy that will take into consideration the new business opportunities (for the next five years) emerging from a far superior infrastructural base. We today have the largest rail network in the country, 38 per cent expressways' share of the national kitty, four international and nine domestic airports. Further, seven new airports are under construction including the world-class Jewar Airport which will be unveiled soon. To energise grassroots economies, one of our major initiatives has been: the one-district-one-product scheme. Launched in 2018, this scheme seeks to identify the specific USP product of 75 districts and help the local stakeholders take that business to the next level with all-round support (training to marketing) from government agencies. Since the inception of the scheme, we have supported over 1,33,472 artisans across the state.The efforts to give a decisive rejig to the state economy have considerably paid off, propelling us to commit to further pushing our growth momentum and becoming a $1 trillion economy in the not-so-distant future. This is the core objective of our economic salvation route, which we have been pursuing for quite some time. And I am quite confident, that the visitors to Mahakumbh this time, will also have a sufficient glimpse of it.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM







# పాకిస్థాన్ కు రోహిత్ శర్మ! - పీసీబీ ఏం చెప్పిందంటే?



ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 ఓపెనింగ్ సెర్మనీ (ప్రారంభ వేడుకల్లో), కెప్టెన్ల ఫొటోషూట్, ప్రీ-ఈవెంట్ ప్రెస్ కాన్ఫరెన్స్ కోసం టీమిండియా సారథి రోహిత్ శర్మ.. పాకిస్థాన్ కు వెళ్తాడా లేదా అన్నది ప్రస్తుతం క్రికెట్ వర్గాలు చర్చనీయాశంగా మారింది. గత కొద్ది రోజులుగా దీని గురించే తీవ్రంగా చర్చ సాగుతోంది. అయితే తాజాగా ఈ విషయంపై ఓ పీసీబీ అధికారి స్పందించారు. బీసీసీఐ వ్యవహించే తీరు అస్సలు బాగోలేదని తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.పాకిస్థాన్ కు రోహిత్ వస్తాడా లేదా అనే విషయంపై బీసీసీఐ స్పష్టత ఇవ్వకపోవడంతో సదరు పీసీబీ అధికారి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఐసీసీ తమ దేశానికి సపోర్ట్ గా ఉండాలని కోరారు. "బీసీసీఐ క్రికెట్‌లోకి రాజకీయాలను తీసుకొస్తోంది. ఇది ఆటకు మంచిది కాదు. మొదట భారత జట్టును పాకిస్థాన్ కు పంపడానికి తిరస్కరించారు. ఇప్పడేమో ప్రారంభ వేడుకల కోసం తమ కెప్టెన్(రోహిత్ శర్మ)ను పంపించట్లేదు. ఇక తమ జెర్సీపై కూడా ఆతిథ్యం ఇస్తోన్న పాకిస్థాన్ పేరు ఉండకుండా చేస్తున్నారని తెలిసింది. ఇది బాధాకరం. ఈ విషయంపై ఐసీసీ పాకిస్థాన్ కు సపోర్ట్ గా ఉంటుందని భావిస్తున్నాను" అని సదరు అధికారి బాధను వ్యక్తం చేశారు.

**భారత జట్టు షెడ్యూల్**

ఫిబ్రవరి 19 నుంచి ఛాంపియన్స్ ట్రోఫీ 2025 ప్రారంభం కానుంది. ఎనిమిది దేశాలు ఈ మెగా టోర్నీలో తలపడనున్నాయి. ఛాంపియన్స్ ట్రోఫీని.. టీమిండియా ఫిబ్రవరి 20న దుబాయ్‌లో బంగ్లాదేశ్‌తో జరిగే మ్యాచ్ తో ప్రారంభించనుంది. అనంతరం ఫిబ్రవరి 23న చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో తలపడుతుంది. ఈ మ్యాచ్ కోసం ప్రేక్షకులలో భారీ ఆసక్తి నెలకొంది. మార్చి 2న న్యూజిలాండ్‌తో గ్రూప్ స్టేజ్ లాస్ట్ మ్యాచ్ ఆడనుంది.

**ఛాంపియన్స్ ట్రోఫీ జట్టు ఇదే..**

రోహిత్ శర్మ (కెప్టెన్), యశస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్ (వైస్ కెప్టెన్), విరాట్ కోహ్లీ, కేఎల్ రాహుల్, రిషభ్ పంత్ (వికెట్ కీపర్), శ్రేయస్ అయ్యర్, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, హార్దిక్ పాండ్య, కుల్‌దీప్ యాదవ్, జస్‌ప్రీత్ బుమ్రా, షమీ, అర్ష్‌దీప్ సింగ్

# 7సార్లు 200కు పైగా స్కోర్లు, 2 సార్లు భారీ ఛేజింగ్.. భారత టీ20 రికార్డ్స్ ఇవే

టీమిండియా - ఇంగ్లాండ్ మధ్య ఐదు మ్యాచుల టీ20 సిరీస్ లో భాగంగా తొలి టీ20కు రంగం సిద్ధమైంది. ఇరు జట్లు తమ తొలి మ్యాచ్ లోనే గెలిచి మంచి శుభారంభం చేయాలని పట్టుదలలో ఉన్నారు. అయితే టీమిండియాలో... గతేడాది టీ20 ప్రపంచకప్ విజయం తర్వాత కోహ్లీ, రోహిత్ ఈ ఫార్మాట్‌కు గుడ్‌బై చెప్పిన విషయం తెలిసిందే. ఆ తర్వాత జట్టు కుర్రాళ్లతో నిండిపోయింది. వీళ్లు పరుగుల వరద పారిస్తున్నారు. దీంతో 200 పరుగుల స్కోర్ సాధించడం వారికి సాధారణం అయిపోయింది. ఈ క్రమంలోనే టీ20 ప్రపంచకప్ తర్వాత టీమిండియా పలు రికార్డులను తన పేరిట రాసుకుంది. అలాగే ఇంగ్లాండ్ కూడా ఈ వరల్డ్ కప్ తర్వాత తమ దూకుడును పెంచింది.

ప్రపంచకప్ తర్వాత టీమిండియా ప్రదర్శన, రికార్డులు

టీ20 వరల్డ్ కప్ అనంతరం టీమిండియా ఆడిన 11 టీ20 మ్యాచుల్లో 7 సార్లు 200కు పైగా స్కోర్ చేసింది.ఇక లక్ష్య ఛేదనలో 156 పరుగులను 15.2 ఓవర్లలో, 132 పరుగులను 11.5 ఓవర్లలోనే అందుకున్న సందర్భాలు ఉన్నాయి.ఐసీసీ శాశ్వత సభ్య దేశాల మధ్య జరిగిన మ్యాచ్‌లలోనూ పలు రికార్డులను అందుకుంది టీమిండియా.ఓ జట్టుపై అత్యధిక పరుగులు చేసిన రికార్డును అందుకుంది భారత జట్టు. ఆ మధ్య హైదరాబాద్‌లో బంగ్లాదేశ్‌పై 297 పరుగులు చేసింది. మరో మ్యాచులో అయితే 283 రన్స్ సాధించింది.ఓ టీ20 మ్యాచ్‌లో మధ్య ఓవర్లలో అత్యధిక పరుగులు చేసిన రికార్డ్, బౌండరీల రూపంలోనూ అత్యధిక పరుగులు.. ఇలా పలు రికార్డులను ఖాతాలో వేసుకుంది.టీ20 మ్యాచ్‌లలో సగటున ప్రతి 4.27వ బంతికి బౌండరీని నమోదు చేస్తోంది టీమిండియా. ప్రతి 2.18వ బంతికి బౌండరీ బాదేందుకు ప్రయత్నిస్తున్నారు బ్యాటర్లు.

ఇంగ్లాండ్ కూడా దూకుడుగానే

గతేడాది టీ20 వరల్డ్ కప్ తర్వాత మ్యాచ్ లలో ప్రతి 2.32వ బంతికి బౌండరీ నమోదు చేసేందుకు ఇంగ్లాండ్ ప్రయత్నిస్తోంది. ఓ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ కు దిగిన ఇంగ్లాండ్ 218 పరుగులు చేసింది. మూడు సార్లు లక్ష్య ఛేదనల్లో ఓవర్‌కు 10కి పైగా పరుగులు సాధించింది.

ఆ రికార్డ్ బ్రేక్ అయ్యే ఛాన్స్

నిరుడు మార్చిలో వెస్టిండీస్, దక్షిణాఫ్రికా మధ్య టీ20 సిరీస్ జరిగింది. ఆ సిరీస్ లో 12.08 రన్‌రేట్ నమోదైంది. మూడు లేదా అంత కన్నా ఎక్కువ మ్యాచ్‌ల ఉన్న ద్వైపాక్షిక సిరీస్‌లలో నమోదైన అత్యధిక రన్‌రేట్ ఇదే కావడం విశేషం. ఇప్పుడా అత్యధిక రన్ రేట్ రికార్డు.. ఇంగ్లాండ్, టీమిండియా సిరీస్‌లో బ్రేక్ అయ్యే ఛాన్స్ ఉంది.

# మెగా ఫ్యాన్స్ ఆశలన్నీ ఆ సినిమాపైనే..!



మెగా ఫ్యామిలీకి లాస్ట్ ఇయర్ బాగా కలిసొచ్చిందని అభిమానులు సంబరాలు చేసుకున్నారు. చిరంజీవిని 'పద్మవిభూషణ్' వరించడం, గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్ లో ఎక్కడం, ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో జనసేన పార్టీ విజయం సాధించి పవన్ కల్యాణ్ డిప్యూటీ సీఎంగా బాధ్యతలు చేపట్టడం, చెన్నై వేల్స్ యూనివర్శిటీ నుంచి రామ్ చరణ్ గౌరవ డాక్టరేట్ పొందడం, నాగబాబుకు ఏపీ మంత్రి వర్గంలో చోటు ఖరారవ్వడం.. ఇవన్నీ మెగా ఫ్యాన్స్ ను ఉత్సాహ పరిచాయి. కానీ సినిమాల పరంగా మాత్రం వారు చాలా నిరుత్సాహానికి గురవుతున్నారు.మెగా హీరోలు గత కొన్నాళ్లుగా బాక్సాఫీస్ దగ్గర సరైన విజయాలు అందుకోలేకపోతున్నారు. 'భోళా శంకర్'తో చిరంజీవి భారీ డిజాస్టర్ చవి చూశారు. మెగా మేనమామ-మేనల్లుడు పవన్ కల్యాణ్, సాయి ధరమ్ తేజ్ తొలిసారిగా కలిసి నటించిన 'బ్రో' సినిమా ఆశించిన సక్సెస్ సాధించలేదు. వరుణ్ తేజ్ సోలోగా హిట్టు కొట్టి చాలా ఏళ్లైంది. 'గని', 'గాండీవధారి అర్జున', 'ఆపరేషన్ వాలెంటైన్', 'మట్కా' సినిమాలు దారుణంగా ఫెయిల్ అయ్యాయి. 'ఉప్పెన' తర్వాత వైష్ణవ్ నటించిన ఒక్క సినిమా కూడా హిట్టవ్వలేదు. చివరగా వచ్చిన 'ఆదికేశవ' డిజాస్టర్ అయింది.ఇక రామ్ చరణ్ సోలోగా సక్సెస్ సాధించి ఏళ్లు గడిచిపోయింది. తన తండ్రితో ఫస్ట్ టైం పూర్తి స్థాయిలో స్క్రీన్ షేర్ చేసుకున్న 'ఆచార్య' మూవీ డిజార్డర్ గా మారింది. %===% స్టార్ డమ్ కూడా ఈ చిత్రాన్ని కాపాడలేకపోయింది. ఇలాంటి పరిస్థితుల్లో 'గేమ్ ఛేంజర్' సినిమాతో చెర్రీ సోలోగా బ్లాక్ బస్టర్ హిట్టు కొట్టి చూపించాలని మెగా అభిమానులు బలంగా కోరుకున్నారు. కానీ సంక్రాంతికి రిలీజైన ఈ చిత్రం కూడా తీవ్ర నిరాశ పరిచింది. దీంతో నెట్టింట యాంటీ ఫ్యాన్స్ నుంచి విపరీతమైన ట్రోలింగ్ ఎదుర్కోవాల్సి వచ్చింది.'గేమ్ ఛేంజర్' చిత్రానికి మిక్డ్ టాక్ వచ్చినప్పటికీ, ఓపెనింగ్ డే భారీ వసూళ్లను రాబట్టినట్లుగా గొప్పగా చెప్పుకున్నారు. రెండో రోజు నుంచి మేకర్స్ కూడా సైలెంట్ అయిపోయారు. ఫస్ట్ వీకెండ్ వరకూ సోషల్ మీడియాలో డిపెండ్ చేసుకుంటూ వచ్చిన ఫ్యాన్స్ సైతం.. ఆ తర్వాత మెల్లిమెల్లిగా రిజల్ట్ ను యాక్సెప్ట్ చేయడం మొదలుపెట్టారు. కానీ ఎన్నో హోప్స్ పెట్టుకున్న సినిమా డిజాస్టర్ అయిందనే విషయాన్ని వారు జీర్ణించుకోలేకపోతున్నారు. ఈ నేపథ్యంలో త్వరలో రాబోయే 'విశ్వంభర' మూవీ ఈ గాయాన్ని మర్చిపోయేలా చేస్తుందని భావిస్తున్నారు.మెగాస్టార్ చిరంజీవి హీరోగా వశిష్ఠ దర్శకత్వంలో తెరకెక్కుతున్న సోషియో ఫాంటసీ యాక్షన్ అడ్వెంచర్ మూవీ "విశ్వంభర". సంక్రాంతికి ఈ సినిమానే విడుదల అవ్వాల్సింది. కానీ రామ్ చరణ్ మూవీ కోసం వాయిదా వేసుకున్నారు. సమ్మర్ స్పెషల్ గా రిలీజ్ చెయ్యాలని మేకర్స్ ప్లాన్ చేసుకున్నారు. ఈ సినిమా మంచి సక్సెస్ సాధిస్తే, మళ్ళీ సెలబ్రేషన్స్ మోడ్ లోకి వచ్చేయొచ్చని ఫ్యాన్స్ అంతా ఎదురు చూస్తున్నారు. రిలీజ్ డేట్ ఫిక్స్ చేసిన తర్వాత ఈ సినిమాకి సోషల్ మీడియాలో డ్యూటీ చెయ్యాలని నిర్ణయించుకున్నారు.నిజానికి మెగా ఫ్యాన్స్ కోసం 'విశ్వంభర'తో పాటుగా 'హరి హర వీరమల్లు' సినిమా కూడా రాబోతోంది. మార్చి 28న ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తామని నిర్మాతలు ప్రకటించారు కూడా. కానీ పవన్ కల్యాణ్ షూటింగ్ ఇంకా పెండింగ్ ఉండటం, ఈ గ్యాప్ లో ఆ డేట్ మీద మరికొన్ని ఇతర సినిమాలు కర్చీఫ్స్ వేస్తుండటంతో.. వీరమల్లు రాకపై అందరిలో సందేహాలు మొదలయ్యాయి. అందుకే చిరంజీవి చిత్రం మీదనే ఇప్పుడు అభిమానులు ఆశలు పెట్టుకున్నారు. మరి ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఎలాంటి సక్సస్ సాధిస్తుందో వేచి చూడాలి.ఇకపోతే పవన్ కల్యాణ్ ప్రస్తుతం నటిస్తున్న వీరమల్లు, ూ+%. సాయి దుర్గ తేజ్ 'ూ+ - సంబరాల ఏటిగట్టు' సినిమాలు ఈ ఏడాదే విడుదల కాబోతున్నాయి. మరోవైపు రామ్ చరణ్ ఇప్పుడు బుచ్చిబాబు సినిమా షూటింగుతో బిజీగా ఉన్నారు. మేర్లపాక గాంధీతో వరుణ్ తేజ్ ఒక హార్రర్ కామెడీ సెట్స్ మీదకి తీసుకెళ్లడానికి రెడీ అవుతున్నారు. ఇవి కాకుండా మెగా హీరోలు కొన్ని క్రేజీ ప్రాజెక్ట్లు లైన్ లో పెట్టారు. వారిలో చిరంజీవి బ్యాక్ టూ బ్యాక్ అనౌన్స్ మెంట్స్ తో రాబోతున్నారు.

# చరణ్-జాన్వీ సీన్ లోకి వచ్చేదెప్పుడంటే?



ఇటీవలే మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటించిన గేమ్ ఛేంజర్‌భారీ అంచనాల మధ్య ప్రేక్షకుల ముందుకొచ్చిన సంగతి తెలిసిందే. ఫలితం రామ్ చరణ్‌ని తీవ్ర నిరుత్సాహానికి గురి చేసింది. హిట్ తో సంచలనం అవుతుందనుకుంటే? రివర్స్ లో ఫ్లాప్ తో పెను సంచలనమైంది. ఈ విషయం చరణ్ ని కాస్త డిస్టబెన్స్ కి గురి చేసింది. ఇప్పుడిప్పుడే ఆ జ్ఞాపకాల నుంచి బయటకు వస్తున్నాడు. ఈ నేపథ్యంలో ఆర్సీ 16ని పట్టాలెక్కించాలని చూస్తున్నాడు.ఇప్పటికే ఈసినిమా షూటింగ్ ప్రారంభమైన సంగతి తెలిసిందే. తొలి షెడ్యూల్ కూడా పూర్తయింది. రామ్ చరణ్, జాన్వీ కపూర్ సహా ప్రధాన పాత్ర దారులపై కీలక సన్నివేశాలు చిత్రీకరించారు. గేమ్ ఛేంజర్‌రిలీజ్ నేపథ్యంలో చరణ్ ఆ సినిమా షూట్ నుంచి రిలీవ్ అయ్యాడు. అప్పటి నుంచి మళ్లీ ఆర్సీ 16 షూట్ కి వెళ్లలేదు. ఈ నేపథ్యంలో కొత్త షెడ్యూల్ జనవరి 27 నుంచి మొదలు పెట్టడానికి దర్శకుడు బుచ్చిబాబు రెడీ అవుతున్నారు.హైదరాబాద్ లో ని భూత్ బంగ్లాలో ఈ షెడ్యూల్ ప్రారంభమవుతుంది. త్వరలోనే ఈ షెడ్యూల్‌కు సంబంధించి అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది. ఇందులో రామ్ చరణ్ తో పాటు జాన్వీ కూడా జాయిన్ అవుతుంది. ఇద్దరిపై కొన్ని కీ సీన్స్ తెరకెక్కించనున్నారుట. అక్కడ కేవలం వారం రోజులు మాత్రమే షూటింగ్ ఉంటుందిట. అటుపై షూట్ రామోజీ ఫిలిం సిటీకి షిఫ్ట్ అవుతుందని సమాచారం. ఇక్కడ షూట్ లో మాత్రం కీలక పాత్ర ధారు లంతా యాడ్ అవుతారని సన్నిహిత వర్గాల సమాచారం. అయితే ఈ సినిమా రామ్ చరణ్, జాన్వీ కపూర్ చాలా ఆశలు పెట్టుకున్నారు.ఈ సినిమాతో చరణ్ ఎలాగైన హిట్‌అందుకోవాలి. అలాగే జాన్వీ కి కూడా కీలకమే. జాన్వీ డెబ్యూ దేవర డివైడ్ టాక్ తో నడించింది. జాన్వీ పాత్ర పరంగా తీవ్ర విమర్శలు కూడా ఎదుర్కుంది. నటిగా ప్రేక్షకుల్ని అలరించలేదనే విమర్శ వ్యక్తమైంది. ప్లాస్టిక్ ఎక్స్ ప్రెషన్స్ తప్ప సహజ నటన ఎక్కడా కనిపించలేదని ట్రోలింగ్ ఫేస్ చేసింది. ఈ నేపథ్యంలో ఆర్సీ 16తో ఆ విమర్శల్ని ఎలాగైనా బధులివ్వాలని చూస్తోంది.

# ఫిబ్రవరితో ఆయన ముగించేస్తాడా?

విజయ్ దేవరకొండ కథానాయకుడిగా గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో ఓ స్పై యాక్షన్ థ్రిల్లర్ తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. ఈ సినిమా సెట్స్ కి వెళ్లి చాలా కాలమవుతుంది. ఇంత వరకూ షూటింగ్ పూర్తవ్వలేదు. చిత్రీకరణ అంతా నెమ్మదిగా సాగుతోంది. స్పై కంటెంట్ కావడంతో గౌతమ్ విదేశాల్లో ఎలాంటి షూటింగ్ ప్లాన్ చేయలేదు. ఇండియాలోనే షూట్ అంతా ముగిస్తున్నారు. ఈ నేపథ్యంలో చిత్రీకరణ ముగింపు దశకు చేరుకున్నట్లు తెలుస్తోంది.ఇప్పటికే 90 శాతం చిత్రీకరణ పూర్తయిందట. బ్యాలెన్స్ షూట్ చివరి షెడ్యూల్ ఫిబ్రవరి మొదటి వారంలో మొదల వుతుందని సమాచారం. హైదరాబాద్ లోనే ఈ షెడ్యూల్ ముగిస్తారుట. ఇది భారీ యాక్షన్ షెడ్యూల్ అని సమాచారం. అందుకోసం విజయ్ ప్రత్యేకంగా సన్నధం అవుతున్నాడుట. కీలకమైన యాక్షన్ సన్నివేశాలు చిత్రీ కరించాల్సి ఉందిట. దీనిలో భాగంగా విజయ్ వాటి కోసం కొంత శిక్షణ తీసుకుంటున్నాడట.అలాగే సినిమా రిలీజ్ తేదీ ఫిక్షైనట్లు తెలుస్తోంది. పోస్ట్ ప్రొడక్షన్ సహా అన్ని పనులు పూర్తి చేసి మేలో సినిమా ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని ప్లాన్ చేస్తున్నారుట. మే 30న రిలీజ్ తేదీగా పరిశీలిస్తున్నారుట. కుదిరితే అంతకు ముందే రిలీజ్ చేయాలని....లేదంటే 30న పక్కాగా ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేలా ప్రణాళికతో ఉన్నట్లు తెలుస్తోంది. ఇంతవరకూ బాగానే ఉంది. కానీ సినిమా టైటిల్ ఇంతవరకూ ప్రకటించలేదు.వీలైనతం త్వరగా టైటిల్ కూడా ఫిక్స్ చేసి జనాల్లోకి తీసుకెళ్లాలి. ఇప్పటి వరకూ ఈ సినిమాపై ఎలాంటి బజ్ లేదు. అప్ డేట్స్ తో పాటు ప్రచారం కూడా ఎక్కడా జరగలేదు. దీంతో ఈ సినిమా ఉందా? అన్న సందేహం కూడా చాలా మందిలో ఉంది. సూపర్ స్టార్ రజనీకాంత్ నటిస్తోన్న కూలీ చిత్రం మే 31న రిలీజ్ అవుతుంది. లోకేష్ కనగరాజ్ దర్శకత్వం వహిస్తోన్న ఈ సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. పాన్ ఇండియాలో ఈ సినిమా రిలీజ్ అవుతుంది. విజయ్ సినిమా కూడా పాన్ ఇండియాలోనే రిలీజ్ అవుతుంది. అందుకే గౌతమ్ తన సినిమాని ఒక్క రోజు ముందుగానే ప్లాన్ చేస్తున్నారు.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM